మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | బుధవారం | 26-11-2025 | సంపుటి : 14 | సంచిక :170 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Wednesday | 26-11-2025 | Volume :14 | Issue:170 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## క్యాబినెట్ కీలక నిర్ణయాలు ఇవే...



**ఇంటర్‌నెట్ డెస్క్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన మంత్రి మండలి సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా జీహెచ్ఎంసీ విస్తరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

పెద్ద అంబర్ పేట్, జల్‌పల్లి, తుర్కయంజాల్, శంషాబాద్‌లు, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, దమ్మాయి గూడ, తుక్కుగూడ, మేడ్చల్, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జీగీర్, మీర్‌పేట్, తెల్లాపూర్, ఫిర్జాదిగూడ, జవహర్ నగర్, బోడుప్పల్, నిజాంపేట్, దుండిగల్, బొల్లారం మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలో విలీనం కాబోతున్నాయి. మరోవైపు మూడో డిస్కం ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ కొత్త డిస్కం పరిధిలోకి రానున్నాయి. అదేవిధంగా 3 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

**కేబినెట్ నిర్ణయాలివే..**

1. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీ లో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

2. రాష్ట్రంలో ఇప్పుడున్న రెండు డిస్కమ్‌లతో పాటు కొత్తగా మూడో డిస్కమ్ ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, మిషన్ భగీరథ, సురక్షిత మంచి నీటి పథకాలు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్

2లో

# డిసెంబర్ 11,14,17 తేదీల్లో

# పోలింగ్






**హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఎన్నికలకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) షెడ్యూల్‌ను విడుదల చేయడంతో.. రాష్ట్రంలోని 31 జిల్లాల పరిధిలో కోటి 66 లక్షల మంది గ్రామీణ ఓటర్లు తమ నాయకులను ఎన్నుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఎన్నికల సందడి మొదలైంది.

ఎస్ఈసీ అధికారిణి రాణి కుముదిని ప్రకటించిన వివరాల ప్రకారం.. ఈ ఎన్నికల ప్రక్రియ మొత్తం మూడు విడతల్లో జరుగనుంది. డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండో విడత, డిసెంబర్ 17న మూడో విడత పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరగనుంది. ఓటింగ్ జరిగిన రోజునే.. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్లను లెక్కించి ఫలితాలు ప్రకటించనున్నారు. షెడ్యూల్ విడుదలైన నాటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ (Model Code of Conduct) వెంటనే అమల్లోకి వచ్చింది. నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం మొదటి విడతకు నవంబర్ 27న, రెండో విడతకు నవంబర్ 30న, మూడో విడతకు డిసెంబర్ 3న ప్రారంభమవుతుంది.

రాష్ట్రంలోని మొత్తం 12,728 గ్రామ పంచాయతీలకు.. 1,12,288 వార్డులకు ఈ ఎన్నికలు జరుగుతాయి. ఈ స్థానిక ఎన్నికలు గ్రామస్థాయి అభివృద్ధికి, సంక్షేమానికి పాలకవర్గాన్ని ఎన్నుకోవడంలో అత్యంత కీలకం కావడం వల్ల.. ప్రధాన రాజకీయ పార్టీలు కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని తమ మద్దతుదారులను గెలిపించుకోవడానికి వ్యూహాలు సిద్ధం చేస్తున్నాయి. పూర్తి వివరాలు ఎస్ఈసీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. గతంలో సెప్టెంబర్ 29న షెడ్యూల్ ప్రకటించినా.. కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న దానిపై స్టే విధించారని ఆమె తెలియజేశారు. మొదటి విడతలో 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తారన్నారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు.. 38,350 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు. మూడో విడతలో.. 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయడంతో.. రాష్ట్రం లోని గ్రామాల్లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. గ్రామీణ పాలనా పీఠాలను కైవసం చేసుకునేందుకు రాజకీయ పార్టీలు, స్థానిక నాయకులు ఇప్పటి నుంచే తమ వ్యూహాలను పదును పెడుతున్నారు. సాధారణంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తులతో జరగనప్పటికీ.. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు తమ మద్దతుదారులైన అభ్యర్థులను (పార్టీ బలపరిచిన అభ్యర్థులను) నిలబెడతాయి. ఈ నేపథ్యంలో.. ఆయా పార్టీలకు చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు ఏ అభ్యర్థిని ఎంపిక చేయాలనే దానిపై ప్రస్తుతం లోతైన చర్చల్లో, మల్లగుల్లాల్లో మునిగిపోయారు.

## "మేము ఎవరినీ బెదిరించం.. భయపడం..



2లో

## అలా మాట్లాడకండి..



**హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే హైదరాబాద్) :** పార్లమెంట్ మొదలు.. అసెంబ్లీ అయినా.. ఆఖరికి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలైనా.. రచ్చరచ్చగానే జరుగుతాయి. నాయకుల మాటలతో సదరు సమావేశాలు దద్దరిల్లిపోతాయి. ఇక జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్‌లో అంశాలపై డిస్కషన్స్ కంటే.. నేతల మధ్య వాగ్వాదమే ఎక్కువగా జరుగుతుంటుంది. ఈ విషయంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. కొంత మంది కార్పొరే టర్లు అగౌరవంగా మాట్లాడుతున్నారంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కౌన్సిల్ సమావేశంలో మాట్లాడిన ఆమె.. కొంతమంది కార్పొరేటర్లు అగౌరవంగా మాట్లాడుతు న్నారం టూ డైరెక్ట్‌గానే ఫైర్ అయ్యారు. కౌన్సిల్‌లో హుం దాగా, గౌరవంగా మాట్లాడాలని సభ్యులకు సూచించారు. మేయర్‌ను 'నువ్వు, నిన్ను, నీతో' అంటూ ఏకవచనంతో సంభోదించడం ఏంటని ప్రశ్నించా రామె. కౌన్సిల్ సమావేశం లో కొత్త వారికి

2లో

## మహిళలకు రూ.60 వేలు ఇచ్చి సారె పెట్టాల్సిందే


**సిద్దిపేట, నవంబర్ 25 (నమస్తే హైదరాబాద్) :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ప్రతి బతుకమ్మ పండుగకు18 ఏండ్లు నిండిన కోటి 30 వేల మహిళలకు చీరలు అందించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్‌హెచ్‌జీ గ్రూప్‌లో ఉన్న సుమారు 40 లక్షల మందికి మాత్రమే చీరలు ఇస్తున్నారని విమర్శించారు. మంగళవారం కలెక్టరేట్‌లో సిద్దిపేట నియోజకవర్గ స్వయం సహాయక సంఘా లకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో మూడు లక్షల 83 వేల మంది మహిళలు ఉంటే లక్ష 99 వేల మందికి మాత్రమే చీరలు ఇస్తున్నారన్నారు. ఒక్క ఏడాదికి మాత్రమే చీర ఇచ్చి సారె పెట్టిన అని



అంటున్నారని.. కానీ మహాలక్ష్మి పథకం ద్వారా ఇవ్వాల్సిన రూ.60 వేలు ఇచ్చి సారె పెట్టాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో చీరలు లేవు, వడ్డీలేని రుణాలు లేవని వ్యాఖ్యలు చేశారు. మహిళా సంఘాలు రూ.25 వేల కోట్ల రుణాలు తీసుకుంటే రూ.5 వేల కోట్లకు మాత్రమే వడ్డీలేని రుణం వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 20 పైసలు ఇస్తూ 80 పైసలు ఎగబడుతోందని.. మొత్తం డబ్బులకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్త్రీ నిధికి కూడా వడ్డీలేని రుణాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం జిల్లాలోని మహిళ సంఘాలకు ఒక్క ఆర్టీసీ బస్సులు ఇవ్వలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఇస్తామని నేటికి ఒక్క మెగావాట్ పవర్ ఎక్కడా కూడా పెట్టలేదని విమర్శించారు. కేసీఆర్ పండుగ పండగకి సంక్షేమ పథకాలు ఇస్తే రేవంత్ రెడ్డి ఓట్ల ఓట్లకు సంకేమ పథకాలు ఇస్తున్నారంటూ మాజీ మంత్రి హరీష్ రావు దుయ్యబట్టారు.

## కేంద్రపాలిత ప్రాంతంగా హైదరాబాద్..

## బీజేపీ ఏమన్నదంటే..?



**హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే హైదరాబాద్) :** హైదరాబాద్ నగర పరిధిలోని 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని తెలంగాణ మంత్రివర్గం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈరోజు తెలంగాణ మంత్రివర్గం సమావేశమైంది. నాలుగు

2లో

## భారీ నజరానా ప్రకటించిన బండి సంజయ్..



2లో

## కేసీఆర్ తర్వాత నేనే



**హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే హైదరాబాద్) :** మీడియా చిట్‌చాట్‌లో రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఒకేపార్టీ నుంచి వరుసగా ఏడు సార్లు గెలిచానని గుర్తు చేశారు. అసెంబ్లీలో కేసీఆర్ తర్వాత తానే సీనియర్ అని చెప్పారు. అయితే కేసీఆర్ వివిధ పార్టీల నుంచి గెలిచారని.. అలాగే కేసీఆర్ కామారెడ్డిలో ఓడిపోయారని గుర్తు చేశారు. తాను మాత్రం ఎప్పుడూ ఓడిపోలేదని చెప్పారు. కొదాడలో జరిగింది లాక్ అప్ డెత్ కాదని.. ఆయనపై చెక్స్ ఫ్రాడ్ కేసు ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అధ్యక్ష పదవులు వచ్చిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సూర్యపేట పదవి తమకు ఇస్తామన్నారని, అయితే తామే ఆ పదవిని వద్దనుకున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయాలు..

సీవరేజ్ బోర్డ్ పవర్ కనెక్షన్లన్నీ కొత్త డిస్కమ్ పరిధిలోకి వస్తాయి. 3. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, రాబోయే పదేళ్లకు అవసరమయ్యే విద్యుత్తు సరఫరా, విద్యుత్తు ఉత్పత్తి అంచనాపై కేబినెట్ సమగ్రంగా చర్చించింది. విద్యుత్ విభాగం అధికారులు సమగ్రంగా సమర్పించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను పరిశీలించింది. పునరుత్పాదక విద్యుత్తు వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నిబంధనల ప్రకారం.. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా 3000 మెగా వాట్ల సోలార్ పవర్ కొనుగోలుకు వీలైనంత తొందరగా టెండర్లు పిలవాలని నిర్ణయం తీసుకుంది. ఐదేళ్ల పాటు విద్యుత్ సరఫరా చేసే కాల పరిమితి ఒప్పందాలతో ఈ టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయించింది.

4. సోలార్ పవర్ తరహాలోనే పంప్డ్ స్టోరేజ్ పవర్ వినియోగం పెంచాల్సి ఉంది. 2000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ కొనుగోలుకు టెండర్లు పిలవాలని నిర్ణయం తీసుకుంది. ఐదేళ్ల కాల పరిమితితోనే ఈ టెండర్లు కూడా పిలవాలని కేబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకొచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్‌ల వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ముందుగా మన డిస్కమ్‌లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది.

5. రాష్ట్రానికి వచ్చే కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా రాష్ట్ర మంత్రివర్గం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. కొత్తగా స్థాపించే పరిశ్రమలు తమకు అవసరమైన విద్యుత్తును తమతంట తామే సొంతంగా ఉత్పత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించింది. కొత్త పరిశ్రమలు క్యాప్టివ్ పవర్ జనరేషన్‌కు అప్లై చేసుకుంటే వెంటనే అనుమతి ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యానికి ఎలాంటి గరిష్ఠ పరిమితి లేదు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలకు ఇప్పుడున్న విధానంలోనే విద్యుత్ సరఫరా జరుగుతుంది.

6. రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌లో కొత్తగా నిర్మించే 800 మెగావాట్ల ప్లాంట్‌ను ఎన్టీపీసీ అధ్వర్యంలో చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. పాల్వంచ, మక్తల్ లోనూ ఎన్టీపీసీ అధ్వర్యంలో విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించింది. ఎన్టీపీసీకి ఈ యూనిట్ నిర్మాణం అప్పగిస్తే ఎంత విద్యుత్ యూనిట్ రేట్ పడుతుంది.. జెన్ కో ద్వారా చేపడితే ఎంత రేట్ పడుతుందో.. ముందుగా అంచనాలు వేసుకుని తుది పరిశీలన చేయాలని కేబినెట్ నిర్ణయించింది.

7. హైదరాబాద్‌లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే బెంగుళూరులో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఉంది. ఇటీవలే అక్కడ అమలు చేసిన విధానాన్ని అధికారులు అధ్యయనం చేసి వచ్చారు. అక్కడ అమలు చేసిన విధానం ప్రకారం %+ఎవీజ% పరిధిలో అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటుకు దాదాపు రూ. 14,725 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. హైదరాబాద్ సిటీని విద్యుత్ సర్కిళ్ల వారీగా మూడు విభాగాలుగా విభజించి.. ఈ ప్రాజెక్ట్ చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. విద్యుత్‌తో పాటు టీ ఫైబర్, వివిధ కేబుల్ నెట్‌వర్క్ వైర్లన్నీ అండర్ గ్రౌండ్‌లోనే ఉండేలా చేయాలని, ఆ కంపెనీలతో సంప్రదింపులు జరపాలని నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించి వర్కింగ్ ప్లాన్ రెడీ చేయాలని అధికారులను ఆదేశించింది.

8. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్ద నల్లబెల్లి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ బీసీ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి 20.28 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

9. ములుగు జిల్లా ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో స్పోర్ట్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

10. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కొత్తగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పుడున్న 56 ఏటీసీలతో పాటు కొత్తగా 6 ఐటీఐలలో ఏటీసీలను ఏర్పాటు చేయాలని నిర్ణయం.

# భారీ నజరానా ప్రకటించిన బండి సంజయ్..

తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరుణంలో.. రాజకీయ పార్టీలు పల్లె రాజకీయాలపై దృష్టి సారించాయి. ఈ నేపథ్యంలో కరీంనగర్ బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ప్రకటన చేశారు. తమ పార్టీ బలపరిచే సర్పంచ్ అభ్యర్థులను గ్రామస్థులు ఏకగ్రీవంగా ఎన్నుకుంటే.. ఆ గ్రామాభివృద్ధికి ప్రత్యేకంగా రూ. 10 లక్షల ప్రోత్సాహక నిధులు ఇస్తానని ప్రకటించారు. తాను ఒక్కసారి మాట ఇస్తే తప్పే ప్రసక్తే లేదని.. ఈ నిధులను కేంద్రం తరపున అందిస్తానని స్పష్టం చేశారు.

గ్రామాలకు నిధులు సమకూర్చేది, అభివృద్ధి చేసేది ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వమే అని ఆయన తేల్చిచెప్పారు. కేంద్రం నిధుల కోసమే ఈ ఎన్నికలు జరుగుతున్నాయని.. ఈ విషయాన్ని ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏకగ్రీవ పంచాయతీలకు రూ. 5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి.. మాట తప్పిందని విమర్శించారు. అంతకుముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నజరానాలు ప్రకటించి మోసం చేసిందని ఆరోపించారు. కాబట్టి.. ఆ రెండు పార్టీల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, పొరపాటు చేస్తే ఐదేళ్లు నరకయాతన తప్పదని ప్రజలను హెచ్చరించారు. ప్రజలను ఏకం చేసి.. గ్రామాభివృద్ధి వైపు దృష్టి సారించేలా ప్రోత్సహించడానికి ఈ ప్రోత్సాహక నిధులను ప్రకటించాలని నిర్ణయించినట్లు ఆయన వివరించారు. బండి సంజయ్ ఈ ప్రకటన చేయడానికి కొద్దిసేపటి ముందే రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ప్రధాన అధికారిణి రాణి కుముదిని గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ ప్రకటనతో రాష్ట్రంలో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ పోలింగ్ మూడు దశల్లో జరగనుంది. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11వ తేదీన ఉండగా.. నవంబర్ 27 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. డిసెంబర్ 14వ తేదీన రెండో విడత పోలింగ్ ఉండగా.. దీనికి నవంబర్ 30 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఇక చివరి దశ ఎన్నికల పోలింగ్ డిసెంబర్ 17వ తేదీన ఉండగా.. డిసెంబర్ 3 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 12,728 సర్పంచ్ స్థానాలకు.. 1,12,242 వార్డు స్థానాలకు ఈ ఎన్నికలు మూడు విడతల్లో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బండి సంజయ్ ప్రకటన.. పల్లెల్లో తమ మద్దతుదారులను గెలిపించుకోవడానికి బీజేపీ చేస్తున్న బలమైన ప్రయత్నంగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# కొండాపూర్ లో కొత్తగా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు......

## ఎమ్మెల్యే గాంధీకి అధికారులు శుభాకాంక్షలు

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** డ్రగ్స్ ను అరికట్టి హౌయువత అటు వైపు వెళ్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ లో హౌప్రభుత్వం మంజూరు చేసిన నూతన హౌఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ సూపర్డెంట్ హౌశ్రీనివాస్ రెడ్డి,ఎక్సైజ్ సీఐ హౌ లక్ష్మణ్ గౌడ్, హౌసిబ్బంది ఎమ్మెల్యే గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి రహిత శేరిలింగంపల్లి హౌకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ప్రజల భద్రత, చట్టం, న్యాయం పరిరక్షణలో ఎక్సైజ్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. కొత్త స్టేషన్ ప్రారంభంతో మద్యం అక్రమ రవాణా వినియోగాన్ని మరింత కట్టడి హౌచేయవచ్చని తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో అధికారులు సమర్థంగా వ్యవహరించాలని సూచించారు.విద్యార్థులు యువత మత్తు పదార్థాలు డ్రగ్స్ కు దూరంగా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హౌఏపీ ఈ ఎస్ శేరిలింగంపల్లి హౌఎస్ హెచ్ ఓ సురేష్ గౌడ్, ఎస్సైలు కిరణ్ కుమార్, మోహన్ తో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో లబ్దిపొందడానికే ఇందిరమ్మ చీరల పంపిణీ

## బిఆర్ఎస్ జిల్లా నాయకుడు ఇప్ప పృథ్వీ రెడ్డి



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** స్థానిక సంస్థల ఎన్నికల ముందు మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం అనైతికం అని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఇప్ప పృథ్వీ రెడ్డి పేర్కొన్నాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.సర్పంచ్ ఎన్నికల్లో మహిళలను ప్రలోభపెట్టి ఎన్నికల్లో లబ్ది పొందాలనే కుట్ర దీని వెనుక ఉందని అయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలకు కానుకగా చీరలు పంపిణీ చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిలిపివేసిందని ఆరోపించారు. మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం గత రెండు సంవత్సరాలుగా గుర్తుకురాకపోగా కేవలం స్థానిక ఎన్నికల ముందే గుర్తుకురావడం విడ్డూరం అని మహిళాలోకం దీని వెనక ఉన్న కుట్రను అర్థం చేసుకోవాలన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని, ఎన్ని కుట్రలు చేసినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని తెలియజేసాడు.

# రామంతపూర్ లో ఘనంగా అయ్యప్ప స్వామి 14వ మహా పడిపూజ



**ఉప్పల్, నవంబర్ 25 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ తవిడబోయిన గిరిబాబు గురు స్వామి రామంతపూర్ ఆఫీస్ లో అయ్యప్ప స్వామి 14 వ మహా పడిపూజ కార్యక్రమం భక్తి శ్రద్దల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రామంతపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ తవిడబోయిన సౌమ్య , ఉప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి , గడ్డం రవికుమార్ , బరంపేట కృష్ణ ముదిరాజ్ , ఉప్పల్ ఏ బ్లాక్ జనరల్ సెక్రెటరీ మురళి గౌడ్ , గాయం శ్రీధర్ రెడ్డి , బిక్షపతి చారి , తెలంగాణ గంగపుత్ర సంఘం అధ్యక్షులు దివిటి మల్లయ్య , గణేష్ చారి గురు స్వామి గారు, వంగాల సతీష్ గారు, ఆకుల సంధ్యారాణి గారు,మేఘనాథ్ గారు, వెంపటి సత్తయ్య గారు పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు పూజలో పాల్గొన్నారు.

# "మేము ఎవరినీ బెదిరించం.. భయపడం..

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం (నవంబర్ 25) హర్యానాలోని కురుక్షేత్రలో పర్యటించారు. ఈ సందర్భంగా జ్యోతిసర్ అనుభవ కేంద్రం, పాంచజన్య శంఖ్ స్మారక చిహ్నాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత గురు తేజ్ బహదూర్ 350వ అమరవీరుల వార్షికోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. గురు తేజ్ బహదూర్ కు అంకితం చేసిన పుస్తకాన్ని ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక నాణేన్ని ఆవిష్కరించారు. గురు తేజ్ బహదూర్ సత్యం, న్యాయాన్ని తన మతంగా భావించారని, వాటిని రక్షించడానికి తన జీవితాన్ని త్యాగం చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తొమ్మిదవ గురువు గురు తేజ్ బహదూర్ ఇక్కడికి వచ్చినప్పుడు, ఆయన తన ధైర్యసాహసాలకు గుర్తుగా నిలిచారన్నారు. "మేము ఎవరినీ బెదిరించము. భయపడము. ఇది మా గురువులు ఇచ్చిన మంత్రం. మేము శాంతిని కోరుకుంటున్నాము, కానీ మా భద్రత విషయంలో మేము రాజీపడము. ఆపరేషన్ సింధూర్ దీనికి గొప్ప ఉదాహరణ. మొత్తం ప్రపంచం దీనిని చూసింది. నవభారతం భయపడదు. నేడు భారతదేశం పూర్తి శక్తితో ముందుకు సాగుతోంది" అని ప్రధానమంత్రి అన్నారు.

"వారసత్వ సంపదకు భారతదేశం అద్భుతమైన సంగమం అని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. ఈ ఉదయం, రామాయణ నగరమైన అయోధ్యలో ఉన్నాను, ఇప్పుడు నేను గీతా నగరమైన కురుక్షేత్రంలో ఉన్నాను. శ్రీగురు తేగ్ బహదూర్ జీ 350వ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తున్నందుకు గర్వపడుతున్నానన్నారు. నవంబర్ 9, 2019న సుప్రీంకోర్టు రామమందిరంపై తీర్పు వెలువరించినప్పుడు మరొక అద్భుతమైన యాదృచ్ఛికం జరిగింది. అంతకుముందు, రామమందిర నిర్మాణం ప్రారంభం కావాలని ప్రార్థించాను. అందరి ప్రార్థనలు విన్నాను. ఆ రోజే రామమందిరానికి అనుకూలంగా తీర్పు వచ్చింది. ఈరోజు, అయోధ్యలో ధర్మ జెండాను ఎగురవేసినప్పుడు, ఇక్కడ ఉన్న ప్రజల ఆశీస్సులు నాకు లభించాయి" అంటూ ప్రధాని మోదీ ఎమోషనల్ అయ్యారు.

సత్య మార్గాన్ని అనుసరించడం, తన మతం కోసం ప్రాణాలను త్యాగం చేయడం ఉత్తమమని శ్రీకృష్ణుడు చెప్పినది ఈ కురుక్షేత్ర భూమిలోనే అని ప్రధాని మోదీ గుర్తు చేశారు. గురు తేజ్ బహదూర్ జీ కూడా సత్యం, న్యాయాన్ని తన మతంగా భావించి, వాటిని రక్షించడానికి తన ప్రాణాలను త్యాగం చేశారన్నారు. ఈ చారిత్రాత్మక సందర్భంగా, భారత ప్రభుత్వం ఆయన గౌరవార్థం ఒక తపాలా బిళ్ళ, ప్రత్యేక నాణెం విడుదల చేసింది. పవిత్ర భూమి కురుక్షేత్రం సిక్కు సంప్రదాయానికి ప్రధాన కేంద్రం.

# కేంద్రపాలిత ప్రాంతంగా హైదరాబాద్.. బీజేపీ ఏమన్నదంటే..?

గంటలకు పైగా ఈ సమావేశం జరిగింది. ఇందులో వివిధ అంశాలపై చర్చించారు. జీహెచ్ఎంసీని విస్తరించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలని మంత్రి శ్రీధర్ బాబు మీడియాకు వెల్లడించారు.పెద్ద అంబర్‌పేట, జల్‌పల్లి, తుర్కయంజాల్, శంషాబాద్, నార్సింగి, మణికొండ, మేడ్చల్, ఆదిభట్ల, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, బోడుప్పల్, ఫిర్జాదిగూడ, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, అమీన్‌పూర్, తెల్లాపూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, నిజాంపేట, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.మరో డిస్కంను ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. దీని పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో నీటి సరఫరా, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు తీసుకు వస్తామని అన్నారు. రానున్న పదేళ్లలో విద్యుత్ డిమాండుకు అవసరమైన ఏర్పాట్లపై కూడా చర్చించినట్లు చెప్పారు. 3 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు తెలిపారు.2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలు చేయాలని, పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడులను ఆహ్వానించాలని, కొత్త పరిశ్రమలకు సొంతగా విద్యుత్ తయారీ చేసుకోవడానికి అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించిందని అన్నారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల ప్లాంట్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.హైదరాబాద్ నగరాన్ని మూడు సర్కిళ్లుగా విభజించి భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం, ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ పాఠశాలకు 40 ఎకరాలు కేటాయించాలని మంత్రివర్గం నిర్ణయించిందని అన్నారు. జూబ్లీహిల్స్‌తో పాటు రాష్ట్రంలో మరిన్ని అడ్వాన్స్‌డ్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# అలా మాట్లాడకండి..

మాట్లాడే అవకాశం ఇద్దామన్న మేయర్.. మాట్లాడే అవకాశం ఎవరికి ఇవ్వాలో మేయర్‌గా తానే నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేశారు. ఎవరికి మైక్ ఇవ్వాలో నాకు ఎవరూ చెప్పాల్సిన అవసం లేదన్నారు. ప్రజలు ఈ సమావేశాన్ని ప్రత్యక్షంగా వీక్షిస్తున్నారని.. సభలో అందరూ హుందాగా మెలుగుతూ ఆదర్శంగా నిలవాలని సూచించారామె. ఎవరికి వారు స్వతహాగా మాట్లాడుతారని.. పక్క వాళ్లు డైరెక్షన్లు ఇవ్వడం మానుకోవాలన్నారు. కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లతో మేయర్ ఎంత గౌరవంగా వ్యవహరిస్తారో.. కార్పొరేటర్లు కూడా అంతే గౌరవంగా వ్యవహరించాలని సూచించారు.

మేయర్, సామల హేమ మధ్య మాటల యుద్ధం..

కౌన్సిల్ సమావేశంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, బీఆర్ఎస్ కార్పొరేటర్ సామల హేమ మధ్య మాటల యుద్ధం నడించింది. మేయర్ కుర్చీకి గౌరవాన్ని ఎలా ఆశిస్తున్నారో.. కార్పొరేటర్లకు కూడా అదే విధమైన గౌరవం ఇవ్వాలని హేమ విజ్ఞప్తి చేశారు. గతంలో ఆఫ్టాల్ కార్పొరేటర్లు అని మేయర్ సంభోదించారంటూ హేమ గుర్తు చేశారు.

# బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షునికి ఘన స్వాగతం పలికిన బీఎస్పీ నాయకులు



**హనుమకొండ 25 నమస్తే హైదరాబాద్** ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేస్తున్న తెలంగాణ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్ కు ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో, జోనల్ ఇంచార్జ్ వైనాల కార్తీక్, వరంగల్ జిల్లా ఇన్చార్జి వస్కుల ప్రవీణ్ కుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు బస్కె నాగరాజు,జిల్లా నాయకులు రాజేంద్రప్రసాద్, నవీన్ కుమార్, శ్రీధర్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ డివిజన్ శ్రీబాగ్ కాలనీలో ఎమ్మెల్యే గాంధీ పాదయాత్ర

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** ప్రజా సమస్యలను హౌపరిష్కరించేందుకు పాదయాత్ర చేపడుతున్నామని హౌఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీబాగ్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన హౌఅభివృద్ధి పనులపై కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో మంగళవారం హౌజలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే హౌఅరెకపూడి గాంధీ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా హౌశ్రీబాగ్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో నిత్యం డ్రైనేజి పొంగి పొర్లుతుంది అని , ఔట్ లెట్ సరిగ్గా లేక రోడ్లపై ప్రవహిస్తుందని , డ్రైనేజి సమస్య తీవ్రమైందని, ఔట్ లెట్ సమస్యను పరిష్కరించి డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని, సీసీ రోడ్డు వేయాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపరచాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హౌగాంధీ మాట్లాడుతూ హౌకాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, డ్రైనేజి సమస్య కు శాశ్వత పరిష్కారం చూపుతామని, మ్యాన్ హౌల్ నుండి మ్యాన్ హౌల్ వరకు పూడిక తీసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు. ఔట్ లెట్ సమస్య ను త్వరితగతిన పరిష్కరించాలని జలమండలి అధికారులకు సూచించారు. అవసరమున్న చోట మ్యాన్ హౌల్స్ పునరుద్ధరించాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన, డ్రైనేజి, రోడ్ల



సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని, త్వరలోనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం శరత్ రెడ్డి, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మోహన్ హౌకాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుంది : ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** పేద ప్రజలకు రాష్ట్ర హౌప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే అరెకపూడి హౌగాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ కి చెందిన హౌ సంపత్ కుమార్ అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా .. సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ నుంచి రూ. 2 లక్షల 50 వేలు మంజూరయ్యాయి. ఈ ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ పత్రాన్ని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే గాంధీ అందజేశారు.ప్రజాక్షేమం ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అరెకపూడి హౌగాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వేణు గోపాల్ రెడ్డి,శ్రీనివాస్ హౌతదితరులు పాల్గొన్నారు.

# జన సమితి నేత కోదండరామ్ ను కలిసిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్





**హైదరాబాద్, నవంబర్ 25 ( నమస్తే హైదరాబాద్):** జూబ్లీహిల్స్ శాసనసభ్యుడిగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామను మర్యాదపూర్వకంగా కలిశారు. నాంపల్లి టీజేఎస్ కార్యాలయంలో కోదండరాం ను కలిసి జూబ్లీహిల్స్ ఎన్నికలలో సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ ను కోదండరాం శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం మీడియాతో కోదండరాం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు ప్రజలు ఆమోదం తెలిపారని, నగరంలో అంజయ్య, వెంకటస్వామి, పి జె ఆర్ నేతల తరహాలో నూతనంగా ఎన్నికైన నవీన్ యాదవ్ పేద, బడుగు ,బలహీన వర్గాల కోసం పనిచేయాలని సూచించారు.

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ తన గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని, జూబ్లీహిల్స్ లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం.నరసయ్య మాట్లాడుతూ నవీన్ యాదవ్ గెలుపులో కీలకపాత్ర పోషించిన ప్రతి ఒక్కరికి తెలంగాణ జన సమితి కృతజ్ఞతలు తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు పల్లె వినయం నిచ్చెన రమేష్ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బట్టల రామచంద్ర బీసీ సెల్ అధ్యక్షుడు జస్వంత్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చంద్రగిరి సత్యనారాయణ కార్యాలయం ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి, నగర నాయకులు గోవింద్, రమేష్, సయ్యద్ ఇస్మాయిల్, జైపాల్ రెడ్డి, రసూల్, పాషా, కన్నయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ధారసత్యం, తన కార్యదర్శి కొత్త రవి తదితరులు పాల్గొన్నారు.

# షాప్ లో సామాను సమకూర్చిన రాజమాత ఫౌండేషన్



**పోచారం నవంబర్ 25 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప లోనీ వికలాంగుల కాలనీలో దివ్యాంగురాలైన ఉమారాణి షాప్ కు సామాన్లు సమకూర్చడం జరిగింది, తన కాళ్ళ మీద తాను నిలబడి వాళ్ల కుటుంబానికి ఆసరాగా నిలబడాలని దాతల సహకారంతో షాప్ పెట్టించి సామాను తెప్పించామని రాజమాత ఫౌండేషన్ సభ్యులు తెలిపారు, ఇదివరకే తనకి వీల్ చైర్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ రెడ్డి ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్, మనోజ్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్, టీమ్ మెంబర్ నరసింహ, రాజేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనారాయణ కాలనీలో ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్ ఆధ్వర్యంలో బస్తీ బాట పాదయాత్ర





**ఉప్పల్, నవంబర్ 25 ( నమస్తే హైదరాబాద్):** బస్తి బాట కార్యక్రమం లో భాగంగా మంగళవారం లక్ష్మీనారాయణ కాలనీ లో సోమవారం ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నిని ఫణిందర్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులు స్థానికులతో కలిసి పాదయాత్ర నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు. వీధి నెంబర్ 20, 24 లో కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు. విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని విద్యుత్ శాఖ అధికారులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రజలు తన దృష్టికి తీసుకు వస్తున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆయా కాలనీలో పర్యటిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అధికారులు సమస్యలను తెలిపిన వెంటనే స్పందిస్తూ పరిష్కరించేందుకు కృషి చేస్తున్నందుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏ.డి.ఈ. రవీందర్, ఏఈ. లైన్ మెన్, బీజేపీ డివిజన్ ఉపాధ్యక్షులు బసవ రాజు , బీజేపీ సీనియర్ నాయకులు బొడ్డు రవీందర్ , రఘు , నర్సింహా , కాలనీ వాసులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కోసం ప్రతి ఒక్కరు పని చేయాలి

కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చిన పల్లా సుందర్ రాంరెడ్డి



**దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్) :** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి చిన్నమ్మాడుర్ అప్పిరెడ్డి పల్లి దరావత్ తండా బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఇన్చార్జిల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి రాబోయే సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల వేళ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. మరియు సర్పంచ్ వార్డుమెంబెర్స్ ల ఆశవావుల పేర్లు తీసుకోవడం జరిగింది. ఈ సమావేశం లో స్థానిక సంస్థ ల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని జనగాం జిల్లా నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్లు , మాజీ వార్డ్ నెంబర్లు ,గ్రామ పార్టీ అధ్యక్షులు ,గ్రామ పార్టీ కార్యదర్శిలు,మరియు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు యూత్ సోషల్ మీడియా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 5.98 లక్షల మంది రైతులకు లబ్ధి కలిగేలా..ఏపీ సీఎం కీలక నిర్ణయాలు

రాష్ట్రంలోని వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేందుకు, రైతులకు అండగా ఉండేందుకు ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. అన్నదాత సుఖీభవ వంటి పథకాల ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తోంది. అలాగే రాయితీల ద్వారా డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, డ్రోన్లు వంటివి అందిస్తూ టెక్నాలజీ సాయంతో వ్యవసాయ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించేలా ఆలోచనలు చేస్తోంది. ఈ క్రమంలోనే క్లస్టర్ల ద్వారా వ్యవసాయ పంటలను ప్రోత్సహించే ప్రణాళికలు రచిస్తోంది.ఉద్యానవన పంటలకు అదనపు విలువను జోడించి.. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ఏపీ ప్రభుత్వం క్లస్టర్లను ఏర్పాటు చేస్తోంది. క్రాప్ వైజ్ క్లస్టర్ విధానం అమలు చేస్తూ స్థానిక వాతావరణం, మార్కెట్ డిమాండ్‌కు తగినట్లుగా రాష్ట్రంలో 11 ఉద్యానవన పంటలను ప్రోత్సహించాలని ఏపీ ప్రభుత్వం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో ఉద్యానవన పంటలకు మరింత ప్రోత్సాహం ఇవ్వాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు భావిస్తున్నారు. అందులో భాగంగా రాయలసీమలో హార్టికల్చర్ పంటల సాగు, ఇందుకోసం ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, కల్పిస్తున్న మార్కెటింగ్ సౌకర్యాలు, ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా చేయూతనిచ్చే అంశాలపై ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. రాయలసీమలో ఉద్యాన పంటల ద్వారా రైతుల ఆదాయం పెంచేందుకు ఎలాంటి ప్రణాళికలు అమలు చేయాలనే అంశం మీద మంత్రులు, అధికారులతో చంద్రబాబు సమాలోచనలు జరిపారు. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం పథకమైన పూర్వోదయ పథకం కింద.. రాయలసీమలో హార్టీకల్చర్ పంటల అభివృద్ధిపై చర్చించారు. అనంతరం రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో 92 క్లస్టర్లు ఏర్పాటు చేసి.. ఈ క్లస్టర్ల ద్వారా ఆ జిల్లాలో హార్టికల్చర్ సాగును ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న 5.98 లక్షల మంది హార్టీకల్చర్ రైతులకు లబ్ధి కలిగించేలా ప్రణాళికలు రచించాలంటూ చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సాగు నీటి సౌకర్యాలు, డ్రిప్ ఇరిగేషన్, పంట ఉత్పత్తుల రవాణా, గోడౌన్లు, రోడ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి.. హార్టీకల్చర్ రైతుల ఆదాయం రెట్టింపు చేసేలా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అలాగే రైతులకు కూడా సీఎం చంద్రబాబు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న ఆహారపు అలవాట్లు, అభిరుచులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని.. ఏ పంటకు అధిక డిమాండ్ ఉ ందో అలాంటి పంటలనే సాగు చేయాలని సూచించారు. అలాగే సాగులో టెక్నాలజీ వాడకంపైనా దృష్టి పెట్టాలన్నారు. ఈ దిశగా రైతులకు అవసరమైన సహకారం అందించాలని చంద్రబాబు అధికారులకు సూచించారు.

## అసైన్డ్ భూమి అని చెప్పి కూల్చడం అమానుషం ఓనర్ ఈశ్వరయ్య



**పోచారం నవంబర్ 25 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని కొర్రెముల రెవెన్యూ పరిధిలో ఉన్న తమ ప్లాటు లో వున్న షెడ్డు ఉదయం 800 గజాలు అసైన్డ్ భూమి అని చెప్పి గోడలు కూల్చివేయడం దారుణం అని ప్లాట్ ఓనర్ ఈశ్వరయ్య ఆవేదన వ్యక్తం చేశారు.
ఓనర్ మాట్లాడుతూ 22 ఎకరాల గ్రామపంచాయతీ లేఔట్ లోని ప్లాట్లలోఅందరూ పక్క భవనాలు నిర్మించుకున్నారని, నాకు ఇద్దరు వ్యక్తులు ఈ ప్లాట్ కొనిపించినారని, వారే ఇప్పుడు నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, నా ప్లాట్ కి ఫుల్ ఎల్ఆర్ఎస్ ఉందని, పూర్తి టాక్స్ కట్టానని, నా మీద చర్యలు తీసుకోవడం అమానుషం అని ఇక్కడ కట్టుకున్న వాళ్ళందరి ఇండ్లపై చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి విన్నవించు కుంటున్నానని అన్నారు.

## ఇట్టి ఒరిజినల్ సర్టిఫికెట్లు దొరికిన వాళ్ళు ఫోన్ చేయగలరు




**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం మన్ పహాడ్ గ్రామానికి చెందిన వేల్పుల సమ్మయ్య గత వారం క్రితం బైక్ పై జనగామ కు వెళుతుండగా, మార్గమధ్యలో టెన్త్ క్లాస్ ఇంటర్ ఐటిఐ డిగ్రీ ఒరిజినల్ సర్టిఫికెట్లు పోవడం జరిగింది. ఇట్టి సర్టిఫికెట్లు దొరికిన వాళ్ళు ఫోన్ 9553602595 నెంబర్ కు చేయగలరని అతని తల్లిదండ్రులు విన్నవించుకున్నారు.

## నిరుపయోగంగా మారిన నల్లాల బావి ..!



**ధర్మసాగర్ (నమస్తే హైదరాబాద్ ):** ధర్మసాగర్ మండల కేంద్రములోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీప కాలనీలో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన "నల్లాలా బావి" నేడు పూర్తిగా నిరుపయోగంగా మారిపోయింది. ఒకప్పుడు ఉరి యావత్ ప్రజలకు త్రాగునీరు అందించిన ఈ బావి, అధికారుల నిర్లక్ష్యం మరియు నిర్వహణ లోపాల కారణంగా మూతపడి పడి ఉంది
ప్రజల చేతిపన్నుతో, ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఈ త్రాగునీటి వనరు ఉపయోగంలోకి రాకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. స్వయంకృషి కాలనీ, తెలంగాణ కాలనీ, మోడల్ కాలనీలలో నెలకొన్న నీటి సమస్యలను ఈ బావి మళ్లీ పునరుద్ధరించగలిగితే ఎంతో వరకు తగ్గించే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు ప్రతి వేసవి కాలంలో నీటి కోసం ఇళ్ల నుంచి బిందెల పరుగు ఉండే ఈ కాలనీలకు, ఇప్పటికే ఉన్న ఈ బావి ఒక శాశ్వత పరిష్కారం కావచ్చు. కాని, అధికారులు దాని పునరుద్ధరణపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజా ధనం వృథా అవుతోంది పౌరులు డిమాండ్ చేస్తున్నది స్పష్టంగా ఒకటే
ఈ బావిని వెంటనే మరమ్మతులు చేసి, పునరుద్ధరించి, తాగునీటి సరఫరాను పునఃప్రారంభించాలని
ప్రజా అవసరాల కోసం నిర్మించిన సదుపాయాలు ప్రజలే ఉపయోగించలేని స్థితి చెందడం అత్యంత విచారకరం. అధికారుల స్పందన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.

## డిసెంబర్ 1న ఏలూరులో సీఎం చంద్రబాబు పర్యటన



**( నమస్తే హైదరాబాద్):** ఏపీలోని ఏలూరు జిల్లాలో డిసెంబర్ 1న ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించనున్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలోని గొల్లగూడెం, గోపినాథపట్నం, చేబ్రోలు గ్రామాలలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటన ద్వారా స్థానిక ప్రజలకు ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించి, వారి సమస్యలను తెలుసుకునే అవకాశం ఉంది.

# గ్రేటర్ హైదరాబాద్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శిగా గుర్రం రాఘవేందర్ నియామకం





**ఉప్పల్, నవంబర్ 25 ( నమస్తే హైదరాబాద్):** గ్రేటర్ హైదరాబాద్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శిగా రామంతపూర్ కు చెందిన గుర్రం రాఘవేందర్ ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, నేషనల్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మంగళవారం ఉత్తర్వులు జారీచేసి నియామక పత్రాన్ని రాఘవేందర్ కు అందజేశారు. కార్యదర్శిగా నియమితులైన గుర్రం రాఘవేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గ్రేటర్ కార్యదర్శిగా నియమించిన ఆర్ కృష్ణయ్యకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు, రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పించే వరకు బీసీలు ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పించే విషయంలో కొన్ని పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని, బీసీల రిజర్వేషన్ల విషయంలో ఆ పార్టీలకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రాజ్యాంగంలో పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేసిన నాయకులు, బీసీ రిజర్వేషన్లను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్రంలోని అగ్రవర్ణ పాలకులు తాము ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి, రాష్ట్రపతి ఆమోదంతో గ్యారంటీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాజకీయ పార్టీలకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు

## టీ పీ సీ సీ చీఫ్ ను కలిసిన డిసిసి నూతన అధ్యక్షులు వజ్రేష్ యాదవ్





**ఉప్పల్, నవంబర్ 25 ( నమస్తే హైదరాబాద్):** మేడ్చల్ జిల్లా నూతనం గా నియమితులైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మంగళవారం టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ ఆయనకు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీని బూత్ స్థాయి నుంచి బలపర్చేందుకు కృషి చేయాలని, ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతం కోసం కఠినంగా శ్రమించాలని సూచించారు. అదే విధంగా 2029లో రాహుల్ గాంధీ గారిని దేశ ప్రధానమంత్రిగా చూడాలంటే ప్రతీ కార్యకర్తను చైతన్యవంతం చేస్తూ, సమిష్టిగా కష్టపడి పనిచేయాలని వజ్రేష్ యాదవ్ ని మహేష్ గౌడ్ కోరారు. జిల్లా కాంగ్రెస్ కమిటీకి కొత్త ఉత్సాహం, నూతన దిశ అందించాలని తన సంపూర్ణ సహకారం ఉంటుందని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ,టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి బూపతి రెడ్డి పాల్గొన్నారు.


# హెచ్. ఐ. ఎల్. టి. పి పాలిసీని వెంటనే రద్దు చేయాలి : కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్





**ఉప్పల్, నవంబర్ 25 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, జిహెచ్ఎంసి జనరల్ బాడీ మీటింగ్ లో హెచ్ ఐ ఎల్ టి పి ఫాలోసిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక వాడల భూములను అమ్మే హెచ్ ఐ ఎల్ టి పి పాలసీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్వార్టర్స్ నుండి జిహెచ్ఎంసి కార్యాలయానికి ప్లే కార్లతో నిరసన తెలుపుతూ ర్యాలీగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కార్పొరేటర్ తో కలిసి జిహెచ్ఎంసి కార్యాలయానికి బయలుదేరారు. అనంతరం జిహెచ్ఎంసి జనరల్ బాడీ మీటింగ్ లో కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్ఫర్మేషన్ పాలసీని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇండస్ట్రియల్ ల్యాండ్ ని కన్వర్జేషన్ చేసుకునే పాలసీని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని దానికి కౌన్సిల్ హాల్ లో తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు. సుమారు 9292 ఎకరాల స్థలాన్ని కాచేయడానికి పెద్ద ఎత్తుగడకు పాల్పడ్డారని, సుమారు 5 లక్షల కోట్ల రూపాయల విలువ చేసే భూములను కేవలం 5000 కోట్ల రూపాయలకి వారికి కట్టబెట్టే ఆలోచన చేస్తున్నారని, దీని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.
అదేవిధంగా గత రెండు సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి జిహెచ్ఎంసిలో అన్ని విభాగాలు పడకేశాయని, వీధిలైట్లు వెలగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, మంచినీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని గుంతల మాయమైన రోడ్లకు కనీసం ప్యాచ్ వర్క్ చేయలేని పరిస్థితికి జిహెచ్ఎంసి దిగజారారని, ఎంటమాలజీ డిపార్ట్మెంట్ కనీసం కళ్లకు కనబడతలేరని వారు కౌన్సిల్ హాల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.
కెసిఆర్ గారి బిఆర్ఎస్ ప్రభుత్వ పది సంవత్సరాల పాలనలో ఐటీ శాఖ మాత్యులుగా కేటీఆర్ గారు జిహెచ్ఎంసి కి ప్రపంచ పటంలోనే ఒక గొప్ప స్థానాన్ని కల్పించారని ,ఎన్నో అవార్డులు రివార్డులు జిహెచ్ఎంసికి వచ్చాయని కానీ ఈరోజు ఆ పరిస్థితికి భిన్నంగా అన్ని విభాగాల అధికారుల పనితనాన్ని చూసి సిగ్గుపడాల్సి వస్తుందని అన్నారు.


# ఇంద్రకీలాద్రి దుర్గమ్మ భక్తులకు గుడ్ న్యూస్



**( నమస్తే హైదరాబాద్):** ఇంద్రకీలాద్రి దుర్గమ్మను దర్శించుకునే భక్తులకు అధికారులు శుభవార్త అందించారు. ఉచిత దర్శనానికి వెళ్లే భక్తులకు కూడా గర్భగుడి దర్శనం కల్పించేలా చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ట్రయల్ రన్ నిర్వహించగా, సుమారు 1500 మంది భక్తులు అమ్మవారిని నేరుగా దర్శించుకున్నారు. భక్తుల అభిప్రాయాలను సేకరించిన తర్వాత ఉచిత గర్భగుడి దర్శనంపై నిర్ణయం తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ప్రత్యేక దర్శనం టికెట్ తీసుకున్న వారికే గర్భగుడి దర్శనం అందుబాటులో ఉండటంతో, పేద భక్తులు నిరాశ చెందుతున్నారు. ఈ కొత్త నిర్ణయం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.ఏ జలీల్ పాషా, నేతలు





**ఉప్పల్, నవంబర్ 25 ( నమస్తే హైదరాబాద్ ):** మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా డిసిసి నూతన అధ్యక్షులుగా నియమితులైన వజ్రేష్ యాదవ్ ను మంగళవారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.ఏ. జలీల్ పాషా ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎం.ఏ. జలీల్ పాషా మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఎదుగుతుందని వెల్లడించారు. పార్టీ ప్రతిష్ట కోసం తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ కు వారు హామీ ఇచ్చారు. పార్టీ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని వారికి సూచించారు. పార్టీలో పనిచేసే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, చెంచులు, మల్లేష్ తోపాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కొత్త కిషోర్ గౌడ్ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి రవి



**బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్) :**మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పాల్గొని కొత్త కిషోర్ గౌడ్ ను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నత పదవులు సాధించాలని, ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు చేయాలని తుంగతుర్తి రవి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రంగన్న గౌడ్, పాండురంగారెడ్డి, సురేందర్, ఆసర్ల బీరప్ప, రాపోలు ఉపేందర్, యూత్ నాయకులు కోటేష్ పలువురు కాంగ్రెస్ నేతలు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

# ఏపీలో కొత్తగా మూడు జిల్లాలు.. సీఎం అంగీకారం




**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా సౌలభ్యం కోసం మరిన్ని కొత్త జిల్లాలను ఏర్పాటు చేసే ప్రక్రియకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాలు, ఐదు రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం తన ఆమోదం తెలిపారు. జిల్లాల పునర్విభజనపై ఏర్పాటైన మంత్రుల కమిటీ సమర్పించిన సిఫార్సులపై సచివాలయంలో సమీక్ష నిర్వహించిన ఆయన, ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 26 నుంచి 29కి పెరగనుంది. మార్కాపురం, మదనపల్లెతో పాటు గిరిజన ప్రాంతమైన రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రతిపాదనలను త్వరలో కేబినెట్ సమావేశంలో చర్చించి, ఆమోదం పొందాక అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.పోలవరం జిల్లా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్లతో ఈ జిల్లా ఏర్పాటవుతోంది. రంపచోడవరం డివిజన్‌లోని రంపచోడవరం, దేవీపట్నం, వైరామవరం, గుర్తేడు, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి మండలాలు ఇందులో ఉంటాయి. చింతూరు డివిజన్‌లోని యెటపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం మండలాలను చేర్చారు. సుమారు 3.49 లక్షల జనాభాతో రంపచోడవరం కేంద్రంగా ఈ గిరిజన జిల్లా రూపుదిద్దుకోనుంది.మార్కాపురం జిల్లా ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాలతో మార్కాపురం జిల్లా ఏర్పాటు కానుంది. మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్లలోని 22 మండలాలను ఇందులో చేర్చారు. మార్కాపురం డివిజన్ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు, తర్లుపాడు, మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల మండలాలు ఉంటాయి. కనిగిరి డివిజన్‌లోని హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి, పెదచెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు, గిద్దలూరు, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు మండలాలు ఈ జిల్లాలో భాగం కానున్నాయి. మొత్తం 11.42 లక్షల జనాభాతో ఈ జిల్లాను ఏర్పాటు చేస్తున్నారు.మదనపల్లె జిల్లా అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోని మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాలతో మదనపల్లె జిల్లా ఏర్పాటు కానుంది. కొత్తగా ఏర్పాటు చేయనున్న పీలేరు, పాత మదనపల్లె రెవెన్యూ డివిజన్లలోని 19 మండలాలను ఈ జిల్లాలో చేర్చారు. మదనపల్లె డివిజన్‌లో మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం, తంబళ్లపల్లె, ములకలచెరువు, పెదమండ్యం, కురబలకోట, పీటీఎం, బి.కొత్తకోట, చౌడేపల్లె, పుంగనూరు మండలాలు ఉంటాయి. పీలేరు డివిజన్‌లో సదుం, సోమల, పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభంవారిపల్లె, కలికిరి, వాల్మీకిపురం మండలాలు ఉంటాయి. ఈ జిల్లా జనాభా సుమారు 11.05 లక్షలుగా ఉండనుంది.కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటు మూడు కొత్త జిల్లాలతో పాటు, రాష్ట్రంలో పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఐదు కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు కూడా సీఎం ఆమోదం తెలిపారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పడనున్న మదనపల్లె జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర కేంద్రాలుగా కొత్త రెవెన్యూ డివిజన్లు రానున్నాయి. కర్నూలు జిల్లా ఆదోని మండలాన్ని విభజించి, పెద్దహరివనంను నూతన మండలంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని పెనుగొండ మండలం పేరును "వాసవీ పెనుగొండ మండలం"గా మార్చనున్నారు.ఇతర ముఖ్యమైన మార్పులు మంత్రుల కమిటీ సిఫార్సుల మేరకు అనేక మండలాలను, నియోజకవర్గాలను వేర్వేరు డివిజన్లు, జిల్లాల్లోకి మార్చారు. బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలపనున్నారు. అదేవిధంగా కందుకూరు నియోజకవర్గాన్ని కూడా ప్రకాశం జిల్లాలో విలీనం చేయనున్నారు. నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలోని కలువాయి, రాపూర్, సైదాపురం మండలాలను తిరుపతి జిల్లా గూడూరు డివిజన్‌లో చేర్చనున్నారు. సామర్లకోట మండలాన్ని కాకినాడ నుంచి పెద్దాపురం డివిజన్‌లోకి మార్చనున్నారు. ఈ పునర్విభజన ప్రక్రియలో భాగంగా 17 జిల్లాల భౌగోళిక స్వరూపంలో మార్పులు చోటుచేసుకోగా, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, అనంతపురం జిల్లాల్లో ఎలాంటి మార్పులూ లేవు.

# ఉద్యోగులకు ప్రమోషన్లు..



**నమస్తే హైదరాబాద్ :** ఏపీలోని గ్రామ సచివాలయ ఉద్యోగులకు త్వరలోనే తీపికబురు అందే అవకాశాలు కనిపిస్తున్నాయి. గ్రామ సచివాలయాల నిర్మాణం, ఉద్యోగుల పదోన్నతులపై అధ్యయనం జరిపి.. మార్చి నాటికి నివేదిక రూపొందించాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది పదోన్నతులపై మంత్రుల బృందం, వివిధ శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళగిరిలోని క్యాంపు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గ్రామ సచివాలయాల పనితీరు, సచివాలయ వ్యవస్థ నిర్మాణంపై పూర్తి స్థాయిలో అధ్యయనం జరపాలని సూచించారు. అలాగే గ్రామ స్థాయిలో వివిధ శాఖల నిర్మాణం ఎలా ఉందనే అంశాలతో పాటుగా గ్రామ సచివాలయం ఉద్యోగులను ఆయా శాఖలతో ఎలా అనుసంధానించాలనే అంశం గురించి ఆలోచించాలని సూచించారు.

పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో.. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమీక్షా సమావేశం సందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బందికి ప్రమోషన్లు, ఇతర శాఖల్లో వారిని అనుసంధానించేందుకు ఉన్న అవకాశాలపై మంత్రుల బృందం, ఉన్నతాధికారులతో చర్చించారు. గ్రామ సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించిన తర్వాత.. సచివాలయ వ్యవస్థ నిర్మాణం దెబ్బతినకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై చర్చించారు.

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి.. ఈ మొత్తం ప్రక్రియను పూర్తిగా అధ్యయనం చేసి మార్చి నాటికి నివేదిక సమర్పించాలని పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. సచివాలయ ఉద్యోగుల ప్రమోషన్ల ప్రక్రియ వేగవంతం చేసేందుకు అవసరమైతే.. ప్రతి నెలా ఒకసారి సమీక్షా సమావేశం నిర్వహిద్దామని పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయ శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సాంఘిక సంక్షేమ, వ్యవసాయ, హోం శాఖ , వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, హెచ్ఓడీలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అన్నదాత సుఖీభవ పథకం అమలు! ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ :** మండలం లోని పూరేటిపల్లిలో రైతన్నా మీకోసం కార్యకమానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా, ముందుగా రైతుల సంక్షేమం గురించి ఎక్కువగా ఆలోచిస్తుంటారని అన్నారు రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా సభ జరిగింది.ఇటీవల విడుదలైన అన్నదాత సుఖీభవ నిధులు, అందరి ఖాతాల్లో జమ అయ్యాయా లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో రెండుసార్లు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేశామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబునాయుడు గారు నిలబెట్టుకుంటున్నారని గుర్తు చేశారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన ముఖ్యమంత్రి , ఎక్కువగా రైతులకు మేలు జరిగేలా పథకాలు తీసుకొస్తున్నారని చెప్పారు. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వంలో వేలకోట్ల రుణాలను మాఫీ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. గత వైసిపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేస్తే, ఈ ప్రభుత్వంలో రైతుల కోసం ట్రాక్టర్లు, సబ్సిడీ రుణాలు, ఆధునిక యంత్రాలు, స్ప్రింక్లర్లు, డ్రోన్లు అందుబాటులోకి తెచ్చారని చెప్పారు. యూరియా కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్న ఘనత కూటమి ప్రభుత్వానిది అని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీల్లో నిధులన్నీ దారి మళ్లించడం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని విమర్శించారు. సర్పంచులు అందరూ కేవలం పవర్ లేని పాలకులుగా మిగిలిపోయారని అన్నారు. ఈ ప్రభుత్వంలో సకాలంలో 15వ ఆర్థిక సంఘం నిధులను పంచాయతీలకు ఇచ్చిందని తెలిపారు. పశుపోషణపై ఎక్కువగా ఆధారపడే పూరేటిపల్లి లాంటి గ్రామాలలో, అంటు వ్యాధులు ప్రజల కుండా పంచాయితీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు సైడ్ కాలవలు పూడికలు తీయించి, రెగ్యులర్ గా బ్లీచింగ్ చల్లాలని సూచించారు. ఈ సందర్భంగా పూరేటిపల్లి గ్రామంలో ఉన్న సమస్యలు, వాటి పరిష్కారాలపై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు మాట్లాడారు. గ్రామం నుంచి పడమరడొంకకు వెళ్లే రోడ్డును త్వరలోనే తారు రోడ్డుగా మారుస్తామని హామీ ఇచ్చారు. ఈసారి తాను గ్రామంలోకి అడుగుపెట్టక ముందే రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తానని స్పష్టం చేశారు. జల్ జీవన్ మిషన్ ద్వారా పైపులైన్ల మరమ్మతుల పనులు పూర్తిచేసి ఇంటింటికి కొళాయి నీటిని అందిస్తామని చెప్పారు. ఎస్సీ కాలనీకి వెళ్లే మార్గంలో కల్వర్టు కూడా నిర్మిస్తామన్నారు. ఇప్పటికే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గ్రామానికి వాటర్ ప్లాంట్ మంజూరు చేసి ఉన్నారని, అది కూడా త్వరలో అందుబాటులోకి రాబోతుందని తెలియజేశారు. కందుకూరు నియోజకవర్గ ప్రజలు తనపై ఎంతో నమ్మకంతో ఆదరించి గెలిపించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ముందుకు సాగుతున్నానని చెప్పారు.

అనంతరం గ్రామస్తులు నుంచి వినతి పత్రాలు స్వీకరించి వాటి పరిష్కారం పై అధికారులకు సూచనలను చేశారు. రైతుల ఇళ్లకు ఆయన స్వయంగా వెళ్లి, కూటమి ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యత గురించి అంకెలతో సహా వివరించారు. ముందుగా గ్రామసభలో వెలుగు అధికారుల ద్వారా మహిళా స్వయం సహాయ సంఘాలకు మంజూరైన ఉన్నతి, స్త్రీ నిధి బ్యాంక్ లింకేజ్ పథకాల కింద ఆమోదించిన మొత్తం రూ.47 లక్షల చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు.

# మంత్రులు, ఎమ్మెల్యేల్లో నిర్లక్ష్యం వద్దు

**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, నవంబరు 25 పార్టీ కన్నా మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కువ కాదని టీడీపీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. తమ తమ నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులతో సమావేశాలు, ప్రజలతో గ్రీవెన్స్ నిర్వహించని ఇద్దరు మంత్రులు, 23 మంది ఎమ్మెల్యేలపై సీరియస్ అయ్యారు. వారందరికీ తక్షణం నోటీసులు ఇచ్చి, వివరణ తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో లోకేశ్ ఆధ్వర్యంలో పార్టీ జోనల్ కో-ఆర్డినేటర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన జోనల్ కో-ఆర్డినేటర్లకు కీలక సూచనలు చేశారు. పార్టీ సభ్యత్వంతోపాటు అందిస్తున్న బీమా ప్రయోజనం విషయంలో కొందరు నేతలు నిర్లక్ష్యంగా ఉండటంపై లోకేశ్ అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు పార్టీ సభ్యత్వం ఉన్న సుమారు 600 మంది మృతి చెందారని, వారిలో 75 మందికి రూ.5 లక్షల బీమా మొత్తాన్ని అందజేయడంలో మంత్రులు, ఎమ్మెల్యేలు నిర్లక్ష్యంగా ఉన్నారని, ఇలాంటి విషయాలను సహించేది లేదని స్పష్టం చేశారు.



# ఏపీలో ఆ రూట్లో కొత్తగా వందేభారత్ ఎక్స్‌ప్రె



**నమస్తే హైదరాబాద్ :**ఆంధ్రప్రదేశ్‌లోని రైలు ప్రయాణికులకు శుభవార్త. రాష్ట్రానికి త్వరలోనే మరో వందే భారత్ రైలు రానుంది. ఎన్నో రోజులుగా రైలు ప్రయాణికులు ఎదురుచూస్తున్న విజయవాడ %–% బెంగళూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ వచ్చే నెలలో పట్టాలెక్కనున్నట్లు సమాచారం. డిసెంబర్ 10వ తేదీన విజయవాడ బెంగళూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభమవుతుందని సమాచారం. విజయవాడ బెంగళూరు మార్గంలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు నడిపేందుకు మే నెలలోనే ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రూట్ మ్యాప్, షెడ్యూల్‌ను కూడా రైల్వేశాఖ ఇటీవల ఖరారు చేసింది. నవంబర్ నెలాఖరు నుంచే ప్రారంభిస్తారని తొలుత వార్తలు రాగా.. ఇప్పుడు డిసెంబర్ పదో తేదీ నుంచి పట్టాలెక్కించనున్నట్లు సమాచారం.

మరోవైపు విజయవాడ – బెంగళూరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు.. మంగళవారం తప్ప వారంలో మిగతా ఆరూ రోజులూ అందుబాటులో ఉండనుంది. విజయవాడ బెంగళూరు వందే భారత్ రైలు సాయంతో విజయవాడ నుంచి బెంగళూరుకు కేవలం 9 గంటల్లోపే చేరుకోవచ్చు. ఇక చిత్తూరు నుంచి అయితే కేవలం 3 గంటల 11 నిమిషాల్లోనే బెంగళూరుకు చేరుకునే అవకాశం ఉంది. అలాగే చిత్తూరు నుంచి విజయవాడ రైల్వేస్టేషన్‌కు 5 గంటల 56 నిమిషాల్లో చేరుకోవచ్చు. విజయవాడ బెంగళూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో 8 బోగీలు ఉంటాయి. ఇందులో 7 ఏసీ ఛైర్ కార్ బోగీలు కాగా.. ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ బోగీ ఉంటుంది.

విజయవాడ బెంగళూరు వందేభారత్ రైలు తెనాలి, ఒంగోలు రైల్వే స్టేషన్, నెల్లూరు రైల్వేస్టేషన్, తిరుపతి, చిత్తూరు రైల్వేస్టేషన్, కాట్పాడి, కృష్ణరాజపురంలలో హాల్ట్ సౌకర్యం కల్పించారు. 20711 నంబరుతో విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి ఈ వందేభారత్ రైలు అందుబాటులో ఉంటుంది. వారంలో మంగళవారం మినహా మిగతా అన్ని రోజులూ ఉదయం 5:15 గంటలకు విజయవాడ రైల్వే స్టేషన్‌లో బయలుదేరుతుంది. బెంగళూరు రైల్వేస్టేషన్‌కు మధ్యాహ్నం 2 గంటల 15 నిమిషాలకు చేరుకుంటుంది. బెంగళూరు నుంచి తిరిగి 20712 నంబరుతో విజయవాడకు బయల్దేరుతుంది. బెంగళూరులో మధ్యాహ్నం 2: 45 గంటలకు బయల్దేరితే.. విజయవాడ రైల్వేస్టేషన్‌కు రాత్రి 11.45 గంటలకు చేరుకుంటుంది.

మరోవైపు విజయవాడ బెంగళూరు వందేభారత్ రైలు అందుబాటులోకి వస్తే తిరుపతి, విజయవాడ వెళ్లే భక్తులకు సౌకర్యంగా ఉంటుందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు. ఈ రైలు అందుబాటులోకి వస్తే.. ఒక్కరోజులోనే తిరుమల శ్రీవారి దర్శనం చేసుకుని తిరిగి విజయవాడకు రావొచ్చని చెప్తున్నారు. విజయవాడ నుంచి కేవలం నాలుగున్నర గంటల్లోనే తిరుపతికి చేరుకోవచ్చని అధికారులు చెప్తున్నారు. విజయవాడ రైల్వేస్టేషన్‌లో ఉదయం 5.15 గంటలకు ఈ రైలులో బయల్దేరితే.. ఉదయం 9 గంటల 45 నిమిషాలకు తిరుపతికి చేరుకోవచ్చు. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల సాయంతో శ్రీవారిని దర్శించుకుని సాయంత్రం ఆరున్నర గంటలకల్లా తిరుపతి రైల్వేస్టేషన్ చేరుకుంటే.. బెంగళూరు– విజయవాడ వందేభారత్ రైలు సాయంత్రం 6 గంటల 55 నిమిషాలకు తిరుపతి రైల్వేస్టేషన్‌లో అందుబాటులో ఉంటుంది. అందులో బయల్దేరితే రాత్రి 11: 45 గంటలకల్లా విజయవాడకు చేరుకోవచ్చని ప్రయాణికులు చెప్తున్నారు.

# ఏపీలో కొత్తగా పోలవరం, మార్కాపురం, మదనపల్లె జిల్లాలు

**రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లామార్కాపురం, మదనపల్లెతో కలిపి 3 కొత్త జిల్లాలు మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు మండపేట నియోజకవర్గం తూర్పులోకి అద్దంకి, కందుకూరు.. ప్రకాశంలో విలీనం ఇక 'వాసవీ పెనుగొండ మండలం' ఆదోని మండలం పునర్వ్యవస్థీకరణ కొత్తగా పెద్ద హరివాణం ఏర్పాటు కొన్ని మండలాలు వేర్వేరు డివిజన్లలోకి ముఖ్యమంత్రితో ఉప సంఘం భేటీ సవరించిన నివేదికకు చంద్రబాబు ఓకే ఫైలుకు నేడు ఆన్‌లైన్‌లో మంత్రుల ఆమోదం ఆ వెంటనే ప్రాథమిక గెజిట్ నోటిఫికేషన్లు అభ్యంతరాలకు నెల రోజులు గడువు**



అమరావతి, నవంబరు 25 రాష్ట్రంలో మూడు కొత్త జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. పోలవరం ముంపు మండలాల వాసులకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చిన మేరకు.. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను కొత్తగా ఏర్పాటు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు చేసింది. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలోని ఈ సబ్‌కమిటీ కొత్త జిల్లాల పునర్వ్యవస్థీకరణను కొలిక్కితెచ్చింది. మంగళవారం సీఎంను కలిసి, సవరించిన అధ్యయన నివేదికను సమర్పించింది. అందులో మూడు కొత్త జిల్లాలు.. మార్కాపురం, మదనపల్లె, పోలవరంతో పాటు ఐదు రెవెన్యూ డివిజన్లు..(నక్కపల్లి, అద్దంకి, పీలేరు, మడకశిర, బనగానపల్లె),కొత్తగా పెద్ద హరివాణం మండలంఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది. సదరు నివేదికపై చంద్రబాబు ఉపసంఘం సభ్యులతో సుదీర్ఘంగా చర్చించారు. ఆ తర్వాత కూడా అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. సుదీర్ఘ చర్చల అనంతరం నివేదికను సీఎం ఆమోదించారు. 3 కొత్త జిల్లాలు, 5 కొత్త రెవెన్యూ డివిజన్లు, ఒక కొత్త మండలం ఏర్పాటుకు ఉపసంఘం సిఫారసు చేసింది. కొన్ని నియోజకవర్గాలను, మండలాలను వేర్వేరు జిల్లాలు, డివిజన్లకు మార్చాలని సూచించింది. మార్పులు, చేర్పులకు సంబంధించిన ఫైలును రెవెన్యూ శాఖ సిద్ధం చేస్తోంది. బుధవారం దానిని మంత్రులకు సర్క్యులేట్ చేసి ఆన్‌లైన్‌లోనే ఆమోదం తీసుకుంటారు. ఆ వెంటనే రెవెన్యూ శాఖ ప్రాథమిక గెజిట్ నోటిఫికేషన్లు జారీచేస్తుంది. అభ్యంతరాలకు నెల రోజులు గడువిస్తారు. ఆ తర్వాత తుది నోటిఫికేషన్ ఇస్తారు.

ప్రతిపాదిత జిల్లాలు, డివిజన్ల స్వరూపం..ప్రస్తుతం రాష్ట్రంలో 26 జిల్లాలు, 77 రెవెన్యూ డివిజన్లు, 679 మండలాలున్నాయి. కొత్త జిల్లాలు, డివిజన్లు, మండలం రాకతో ఇక 29 జిల్లాలు, 82 రెవెన్యూ డివిజన్లు, 680 మండలాలు అవుతాయి.

5 రెవెన్యూ డివిజన్లు ఇలా..రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 77 రెవెన్యూ డివిజన్లకు మరో ఐదు కలవనున్నాయి. నక్కపల్లి, అద్దంకి, పీలేరు, మడకశిర, బనగానపల్లె రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేయాలని ఉపసంఘం ప్రతిపాదించింది. వాస్తవానికి మొదట 4 డివిజన్లకే సిఫారసు చేసింది. అయితే ముఖ్యమంత్రితో మంగళవారం సమావేశమైనప్పుడు.. కొత్తగా బనగానపల్లె నియోజకవర్గ కేంద్రాన్ని కూడా డివిజన్‌గా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ఆదోని మండలాన్ని విభజించి..కర్నూలు జిల్లాలోని ఆదోని మండలాన్ని పునర్వ్యవస్థీకరించి కొత్తగా పెద్దహరివాణం మండలం ఏర్పాటు చేయాలన్న ఉపసంఘం సిఫార సును సీఎం ఆమోదించారు. దీంతో రాష్ట్రంలో మొత్తం మండలాల సంఖ్య 680కి చేరనుంది. ఉపసంఘం సిఫారసులు ఇవే..

శ్రీకాకుళం జిల్లాలోని నందిగాం మండలాన్ని పలాస డివిజన్ నుంచి టెక్కలి డివిజన్‌కు మార్చాలి. దీంతో టెక్కలి నియోజకవర్గమంతా ఒకే డివిజన్ పరిధిలో ఉంటుంది.

పాయకరావుపేట, ఎలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గాల మండలాలను కొత్తగా ఏర్పాటు చేసే నక్కపల్లి డివిజన్‌లో కలపాలి.నర్సీపట్నం డివిజన్‌లో ఉన్న వడ్డాది మాడుగుల, చీడికాడ మండలాలను అనకాపల్లి డివిజన్‌లోకి తీసుకురావాలి. దీనివల్ల మాడుగుల నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉంటుంది.కాకినాడ జిల్లా సామర్లకోట మండలాన్ని పెద్దపురం డివిజన్‌కు మార్చాలి. అప్పుడు పెద్దాపురం నియోజకవర్గమంతా ఒకే డివిజన్ పరిధిలోకి వస్తుంది.రాయవరం, మండపేట, కపిలేశ్వరపురం మండలాలతో కూడిన మండపేట అసెంబ్లీ నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం డివిజన్‌లో కలపాలి. అంటే నియోజకవర్గం మొత్తాన్నీ తూర్పుగోదావరిలో కలుపుతారన్న మాట. అప్పుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జిల్లా ఆరు అసెంబ్లీ స్థానాలకే పరిమితమవుతుంది. తూర్పు గోదావరి జిల్లాలోని నియోజకవర్గాల సంఖ్య 8కి చేరుతుంది.పశ్చిమ గోదావరి జిల్లాలోని పెనుగొండ మండలం పేరు వాసవీ పెనుగొండగా మార్చాలి.టీడీపీ యువనేత లోకేశ్ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అద్దంకి డివిజన్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదన.

ప్రస్తుతం బాపట్ల జిల్లా పరిధిలో ఉన్న అద్దంకి నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో విలీనం చేయాలి. సీఎం చంద్రబాబు హామీ ప్రకారం నెల్లూరు జిల్లాలో ఉన్న కందుకూరు నియోజకవర్గాన్ని కూడా తిరిగి ప్రకాశం జిల్లాలోకి తీసుకురావాలి.

నెల్లూరు జిల్లాలో ఉన్న కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను గూడూరు డివిజన్‌లో కలపాలి. ప్రస్తుతం ఈ డివిజన్ తిరుపతి జిల్లాలో ఉంది.

పలమనేరు డివిజన్‌లో ఉన్న బంగారుపాళ్యం మండలాన్ని చిత్తూరు డివిజన్‌లో కలపాలి. దీంతో పూతలపట్టు నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉంటుంది.

పలమనేరు డివిజన్‌లో ఉన్న చౌడేపల్లి, పుంగనూరు మండలాలను మదనపల్లె డివిజన్‌లో కలపాలి.

కడప జిల్లా ఒంటిమిట్ట మండలాన్ని రాజంపేట డివిజన్‌లో కలపాలి. దీంతో రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని మండలాలన్నీ ఒకే డివిజన్‌లోకి వస్తాయి.

శ్రీసత్యసాయి జిల్లా కదిరి డివిజన్‌లో ఉన్న అమడగూరు మండలాన్ని పుట్టపర్తి డివిజన్‌లో విలీనం చేయాలి.

ఇదే జిల్లా గోరంట్ల మండలాన్ని పుట్టపర్తి డివిజన్ నుంచి.. తిరిగి పెనుకొండ డివిజన్‌లో కలపాలి.డోన్, నంద్యాల డివిజన్‌లో ఉన్న మండలాలను విడదీసి కొత్తగా బనగానపల్లె రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటుచేయాలి. ఇందులో అవుకు, బనగానపల్లె, కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల మండలాలు ఉంటాయి. బనగానపల్లె నియోజకవర్గానికి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. 29వ జిల్లాగా పోలవరం..ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్లతో రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను కొత్తగా ఏర్పాటుచేయాలని ఉపసంఘం ప్రతిపాదించింది. దీనిలో మొత్తం 11 మండలాలు.. రంపచోడవరం డివిజన్‌లోని 7 మండలాలు (రంపచోడవరం, దేవీపట్నం, వై.రామవరం, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి).. చింతూరు డివిజన్‌లోని 4 మండలాలు (యటపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం) ఉంటాయి. నిజానికి ముంపు మండలాలతో తొలుత పోలవరం ప్రత్యేక అథారిటీని ఏర్పాటు చేయాలని ఉపసంఘం భావించినా సీఎం వద్దన్నారు. ముంపు మండలాల అభివృద్ధికి కొత్త జిల్లా ఏర్పాటు చేస్తామని లోగడ ఆయన అరకులో టీడీపీ నిర్వహించిన సభలో హామీ ఇచ్చారు. ఆ మేరకే జిల్లాను ఏర్పాటు చేద్దామని సూచించారు. దీంతో రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేయాలని ఉపసంఘం సిఫారసు చేసింది. పోలవరం నియోజకవర్గం దీని పరిధిలో లేకున్నా.. జిల్లాకు పోలవరం పేరు పెట్టడం గమనార్హం.

మదనపల్లె జిల్లా మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు అసెంబ్లీ నియోజకవర్గాలు, 19 మండలాలతో 27వ జిల్లాగా దీనిని ఏర్పాటుచేయాలని ప్రతిపాదించారు. దీనిలో మదనపల్లె డివిజన్‌లోని 11 మండలాలు (మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం, తంబళ్లపల్లె, పెద్దమండ్యం, ములకలచెరువు, కురబలకోట, పెద్ద తిప్పసముద్రం, బి.కొత్తకోట, చౌడేపల్లి, పుంగనూరు).. కొత్తగా ఏర్పడే పీలేరు డివిజన్‌లోని 8 మండలాలు.. (సదుం, సోమల, పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభంవారిపల్లె, కలికిరి, వాల్మీకిపురం) ఉంటాయి.

మార్కాపురం జిల్లా

ప్రకాశం జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు, మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్లు, 21 మండలాలతో ప్రత్యేక మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాలన్న ఉపసంఘం సిఫారసును ముఖ్యమంత్రి ఆమోదించారు. ఇది 28వ జిల్లా. ఇందులో మార్కాపురం డివిజన్‌లోని 9 మండలాలు (యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు, తర్లుపాడు, మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల).. కనిగిరి డివిజన్‌లో 12 మండలాలు (హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి, పెద్ద చెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు, గిద్దలూరు, బేస్తవారపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు) ఉంటాయి. 9 జిల్లాల్లో మార్పుల్లేవ్!ఊహాగానాలకు, కోరికలకు చెక్ జిల్లాల పునర్వ్యవస్థీకరణలో కొత్త డివిజన్లు, మండలాల ఏర్పాటు, జిల్లా ప్రధాన కేంద్రాల మార్పుపై ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నుంచి మంత్రివర్గ ఉపసంఘానికి అనేక విన్నపాలు వచ్చాయి. అందులో అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి రాజంపేటకు.. పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రాన్ని భీమవరం నుంచి నరసాపురానికి మార్చాలన్న సూచనలు కూడా ఉన్నాయి. అయితే ముఖ్యమంత్రి ఈ అంశాల జోలికి ఇప్పుడు వెళ్లొద్దని, అవసరాన్ని బట్టి తర్వాత పరిశీలిద్దామని సూచించడంతో ఉపసంఘం ఆ ప్రతిపాదనలు చేయలేదని తెలిసింది. దీంతో జిల్లా, డివిజన్ కేంద్రాల మార్పుపై ఊహాగానాలకు, నేతల వినతులకు చెక్ పెట్టినట్లయింది. దీంతో విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, అనంతపురం జిల్లాల్లో ఎలాంటి మార్పుచేర్పులనూ ప్రతిపాదించలేదు.

# షాంఘైలో భారత మహిళ నిర్బంధంతో మరో వివాదం,,,





భారత భూభాగమైన అరుణాచల్ ప్రదేశ్ విషయంలో చైనా మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన ఒక మహిళను షాంఘై ఎయిర్‌పోర్టులో గంటల తరబడి చైనా అధికారులు నిర్బంధించినట్లు వచ్చిన వార్తలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ ఘటనపై స్పందించిన చైనా.. అరుణాచల్ ప్రదేశ్ తమ భూభాగమని పేర్కొంది. మరోవైపు.. ఆ మహిళను తామేమీ బంధించలేదని, వేధింపులు చేయలేదని తెలిపింది. అయితే భారత్ మాత్రం చైనా చేస్తున్న వాదనను గట్టిగా తిప్పికొట్టింది.

బ్రిటన్‌లో నివసించే అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన పెమా వాంగ్‌జోమ్ థోంగ్‌డోక్ అనే మహిళ.. ఈనెల 21వ తేదీన లండన్ నుంచి జపాన్‌కు వెళ్లే క్రమంలో షాంఘై ఎయిర్‌పోర్టులో ఆగారు. అయితే.. ఆమె భారత పాస్‌పోర్ట్‌పై పుట్టిన ప్రదేశం అరుణాచల్ ప్రదేశ్ అని ఉండటంతో.. చైనా ఇమ్మిగ్రేషన్ అధికారులు ఆమెను అడ్డుకున్నారు. అరుణాచల్ ప్రదేశ్ చైనాలో అంతర్భాగం కాబట్టి.. ఆమెకు ఉన్న భారత పాస్‌పోర్ట్ చెల్లదంటూ చైనా అధికారులు తనను ఆపేశారని ఆ మహిళ తన ఆవేదన వ్యక్తం చేసింది.

అంతేకాకుండా తన పౌరసత్వాన్ని వారు హేళన చేశారని.. 18 గంటల పాటు తనను నిర్బంధించి, కనీస సదుపాయాలు కూడా కల్పించలేదని థోంగ్‌డోక్ సంచలన ఆరోపణలు చేశారు. చివరికి షాంఘైలోని భారత కాన్సులేట్ జోక్యంతో ఆమెను విడిచిపెట్టారు. ఈ ఘటనపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్.. మంగళవారం స్పందిస్తూ.. ఆ మహిళ చేసిన ఆరోపణలను కొట్టేశారు. జంగ్‌నాన్ (అరుణాచల్ ప్రదేశ్‌కు చైనా పెట్టిన పేరు) అనేది చైనా భూభాగమని.. భారత్ అక్రమంగా ఏర్పాటు చేసిన అరుణాచల్ ప్రదేశ్‌ను చైనా ఎప్పుడూ గుర్తించలేదంటూ చేసిన వ్యాఖ్యలు రెండు దేశాల మధ్య సరికొత్త ఉద్రిక్తతలకు కారణం అయ్యాయి.

అయితే.. పెమా వాంగ్‌జోమ్ థోంగ్‌డోక్‌ను షాంఘై విమానాశ్రయంలో నిర్బంధించలేదని.. ఎలాంటి వేధింపులు చేయలేదని.. తమ అధికారులు చట్టాలు, రూల్స్ ప్రకారమే వ్యవహరించినట్లు మావో నింగ్ వివరణ ఇచ్చారు. మరోవైపు.. ఈ ఘటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఢిల్లీ, బీజింగ్‌లలోని చైనా అధికారులకు బలమైన దౌత్యపరమైన నిరసనను తెలియజేసింది. భారత్ నుంచి అరుణాచల్ ప్రదేశ్ విడదీయరాని భూభాగమని.. అక్కడి పౌరులు భారత పాస్‌పోర్ట్‌తో ప్రయాణించే పూర్తి హక్కు ఉందని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

# ఏపీ సంక్షేమ హాస్టల్స్‌లో ఉండే పిల్లల కోసం సర్కార్ కిర్రాక్ నిర్ణయం



**నమస్తే హైదరాబాద్ :** సంక్షేమ హాస్టళ్లలో వసతులు, పర్యవేక్షణ పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఇటీవల కాలంలో సరైన తాగునీరు ఇతర సౌకర్యాలు లేక కొందరు విద్యార్థులు తీవ్ర అనారోగ్యం పాలవగా, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి వీటిపై సమీక్ష చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో తనిఖీలను మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు మొదలుకుని క్షేత్రస్థాయి సిబ్బంది వరకు తమ విధి నిర్వహణలో భాగంగా చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్ల%ో% రెసిడెన్షియల్ స్కూళ్లలోని నీటి సరఫరా, పారిశుద్ధ్యం, ఇతర సదుపాయాలపై మంగళవారం సచివాలయంలో జరిపిన సమీక్షలో ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.ఈసందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. సంక్షేమ శాఖ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లలో పారిశుద్ధ్యం నూటికి నూరు శాతం నిర్వహించాలన్నారు. ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరిగినా సహించేది లేదు. ఇటీవల కాలంలో హాస్టళ్లలో జరిగిన తప్పిదాలు మళ్లీ రిపీట్ కాకూడదు. అలాంటివి పునరావృతమైతే.. ఏం జరిగిందని తెలుసుకునేది ఉండదు.. నేరుగా బాధ్యులపై చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.

20 శాతం హాస్టళ్లలో టాయిలెట్ల నిర్మాణం ఇంకా జరపాల్సి ఉంది. ఈ టాయిలెట్ల నిర్మాణం కోసం అవసరమైన రూ.40 కోట్లు విడుదల చేస్తాం. టాయిలెట్ల నిర్మాణం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి. ఆర్వో ప్లాంట్లు, టాయిలెట్లు లేకుండా హాస్టళ్లు ఉండడం సరి కాదు. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం వల్ల ఇవన్నీ జరిగాయి. ఆర్వో ప్లాంట్లు లేని ప్రతి హాస్టల్లోనూ.. ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలల్లోనూ ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయాలి. డాక్టర్లతో విద్యార్థులకు రెగ్యులర్ హెల్త్ చెకప్స్ చేయించాలన్నారు.విద్యార్థులందరికీ బ్లడ్ టెస్ట్స్

హాస్టళ్లలోని 4.17 లక్షల మంది విద్యార్థుల రక్త నమూనాలు సేకరించి సమస్యలు ఉన్నవారిని ముందుగానే గుర్తించి చికిత్సలు అందించాలని సీఎం సూచించారు. బడుగు విద్యార్థులకు చేసే సాయాన్ని బాధ్యతగా తీసుకోవాలి. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో హాస్టళ్లు పెట్టారు. దీనికి విఘాతం కల్గించేలా అలక్ష్యం చేస్తే ఊరుకునేదే లేదని హెచ్చరించారు. హాస్టళ్లలో పరిస్థితి పరిశీలించేందుకు క్షేత్రస్థాయి పర్యటనల చేపట్టడంతో పాటు.. పరిస్థితులపై నిత్యం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించుకోవాలన్నారు.

# రహదారులను బాగు చేయండి



**జడ్పీ సర్వసభ్య సమావేశంలో గళమెత్తిన జడ్పీటీసీలు**
**ధాన్యం సేకరణలో ఇబ్బందులు రానివ్వద్దన్న జడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ**
**రైతుల సమస్యలు తెలుసుకుంటున్నామన్న కలెక్టర్ వెట్రి సెల్వి**

**నమస్తే హైదరాబాద్ :** ఏలూరు సిటీ, నవంబరు 25 ఏలూరులో ఉమ్మడి పశ్చిమ గోదావరి జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అధ్యక్షతన మం గళవారం జడ్పీ సర్వ సభ్య సమావేశం జరిగింది. రహదారుల దుస్థితిపై జడ్పీటీసీలు ప్రస్తావించా రు. కొన్ని పాఠశాలల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణాలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం సేక రణలో రైతుల సమస్యలను గుర్తించి పరిష్కరిం చాలని చైర్‌పర్సన్ పద్మశ్రీ అధికారులను ఆదేశిం చారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో రికార్డు స్థాయిలో 4.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్దేశించారని, ధాన్యం సేక రించిన గంటల వ్యవధిలోనే రైతులకు ధాన్యం సొమ్ము ప్రభుత్వం జమ చేస్తోందన్నారు. సాగులో యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నామని, జిల్లాలో ఇప్పటికే 51 డ్రోన్స్ రైతులకు అందిం చామన్నారు. ఈ%-%పంట నమోదు నూరుశాతం పూర్తి చేశామన్నారు. రైతులకు నాణ్యమైన గోనె సంచులు అందించేలా అధికారులు చర్యలు తీసు కోవాలన్నారు. 10వ తరగతిలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని, రహదారులపై గుంతలు లేకుం డా చూడాలని, ప్రభుత్వ ఆస్పత్రులలో మెరు గైన వైద్య సేవలు అందించాలన్నారు.

ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లా డుతూ జల్‌జీవన్ మిషన్ పథకం కింద చేపట్టిన పనులు నిర్దేశించిన సమ యంలోగా పూర్తి చేయాలని, గుంతలు లేని రహదారులు ఉండేలా ఆర్‌అండ్‌బీ అధికారు లు చర్యలు తీసుకోవాలన్నారు. పీహెచ్‌సీ భవనాలు పూర్తి చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ రైతన్నా.. మీకోసం కార్యక్రమం ద్వారా ప్రతి రైతు ఇంటికెళ్ళి వ్యవసాయంలో వారు ఎదు ర్కొనే సమస్యలు, అభిప్రాయాలను యాప్‌లో వ్యవ సాయ అధికారులు పొందుపరు స్తున్నారన్నారు. రాబోయే రబీ, ఖరీఫ్ అనం తరం రబీ సీజన్లకు సంబంధించిన కార్యా చరణ ప్రణాళికలను వ్యవసాయాధి కారులు రూపొందిస్తున్నారన్నారు.

ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో మౌలిక సదుపా యాలపై విద్యాశాఖాధికారులు పర్య వేక్షణ ఉండాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలో సరైన టాయిలెట్లు లేని కారణంగా టాయిలెట్‌కు వెళ్ళాల్సి వస్తుందనే భయంతో విద్యార్థులు నీరు తాగడంలేదని, ఈ కారణంగా వారిలో శారీరక రుగ్మతలు తలెత్తే అవకాశం ఉంద న్నారు. విద్యాశాఖాధికారులు ప్రైవేట్ పాఠశా లలో సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిం చాలన్నారు. తణుకు వద్ద పశుమాంస కబే ళాలు నిర్వహిస్తున్నారని, పర్యావరణానికి ముప్పు కలగటమే గాక ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, సమస్య పరిష్కరిచాలన్నారు.

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంక ట్రాజు మాట్లాడుతూ జడ్పీ నిధుల మంజూ రులో అధిక జనాభా కలిగిన గోపాలపురం నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా నీట మునిగిన పంటలకు నష్టం కలుగకుండా తీసుకోవాల్సిన చర్యలపై వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతుల సంక్షే మంలో ప్రతిపక్ష సభ్యులు రాజకీయం చేయవద్దన్నారు. గత ప్రభుత్వం గోపాల పురం నియోజకవర్గంలో 29వేల 385 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తే, గత వ్యవసాయ సీజన్‌లో 48 వేల 787 మెట్రిక్‌టన్నుల ధాన్యా న్ని సేకరించామని, గత ప్రభుత్వం రైతులకు ధాన్యం సొమ్ములు అందజేసేందుకు నెలల తరబడి ఆలశ్యం చేస్తే, తమ ప్రభుత్వం గంటల వ్యవధిలోనే సొమ్ము జమచేస్తున్న దన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థు ల్లో సృజనాత్మకత, క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు బాలోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ ఎం. శ్రీహరి, పశ్చిమగోదావరి జిల్లా డీఆర్‌వో బి శివనారాయణ రెడ్డి, కొవ్వూరు ఆర్డీఓ రాణి సుస్మిత, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన వివిధ శాఖల అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా స్థాయి సంఘ సమావేశాలు..

ఉమ్మడి పశ్చిమ గోదావరి 1 నుంచి 7 వరకు జడ్పీ స్థాయి సంఘాల సమావేశాలు సాదాసీ దాగా జరిగాయి. 2, 4 స్థాయి సంఘాలకు జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీప్రసాద్ అధ్యక్షత వహించగా, 1, 7 స్థాయి సంఘాల సమావేశా లకు జంగారెడ్డిగూడెం, నిడదవోలు జడ్పీటీసీలు పోలినాటి బాబ్జి, కె.సూర్యారావు అధ్యక్షత వహిం చారు. 3, 5, 6 స్థాయి సంఘాల సమావేశాలు కూడా నిర్వహించారు.


ఏలూరు, పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు. ప్రధానంగా ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, రోడ్ల దుస్థితి, విద్య, వైద్యం, విద్యుత్ సమస్యల పై జడ్పీటీసీ సభ్యులు ప్రస్తావించారు. జిల్లాలో రహదారులు అధ్వానంగా ఉన్నాయని, వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని పేర్కొన్నారు. పంచాయతీల తీర్మానాలు లేకుండా పలు పరిశ్ర మలు గ్రామాల్లో ప్రారంభిస్తున్నారని జంగారెడ్డి గూడెం జడ్పీటీసీ పోలినాటి బాబ్జి అన్నారు. పంచాయతీ పన్నులు గతంలోకన్నా ఎక్కువగా వస్తున్నాయని వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జడ్పీటీసీలు కోరారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, పంచాయతీ శాఖ, డ్వామా, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్, విద్యా, ఆరోగ్య, మైనింగ్, పౌరసరఫరాల శాఖలతోపాటు వివిధ శాఖలపై ఈ సమావేశాలలో ప్రధానంగా చర్చించారు. సమావేశాల్లో జడ్పీ సీఈఓ ఎం.శ్రీహరి, డిప్యూటీ సీఈఓ కెభీమేశ్వర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇటు వాయుగుండం కొనసాగుతుండగానే.. అటు అల్పపీడనం

రైతన్నలూ మీకే ఈ బిగ్ అలెర్ట్.. ఇటు వాయుగుండం కొనసాగుతుండగానే.. అటు మరో అల్పపీడన హెచ్చరిక వచ్చేసింది. అసలు ఈ వాతావరణ ధోరణి ఏంటో అర్థం కావడం లేదు. శీతాకాలం వచ్చాక.. అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్లు చెలరేగిపోతున్నాయి. తాజా వెదర్ అప్ డేట్ విషయానికి వస్తే.. మలక్కా జలసంధి ప్రాంతాల్లో వాయుగుండం కొనసాగుతుందని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ రాబోయే 48 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. అటు నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక, హిందూ మహాసముద్రం మీదుగా మరో అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. ఇది రాబోయే 24 గంటల్లో ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉందంది.

# మాస్టర్‌ప్లాన్ రహదారుల నిర్మాణానికి నిబంధనల అడ్డంకి

**రిజిస్ట్రేషన్‌కు స్టాంపు డ్యూటీ మెలిక**
**అంతేసి మొత్తం తాము ఎందుకు కడతామంటున్న యజమానులు**
**గిఫ్ట్ డీడ్ కింద ఇవ్వాలని వీఎంఆర్‌డీఏ ఒత్తిడి**
**కలెక్టర్ వద్దకు పంచాయితీ ప్రభుత్వం ప్రత్యేక జీఓ ఇస్తే తప్ప ముందుకు కదలని పనులు**




**నమస్తే హైదరాబాద్ :** భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానం చేస్తూ విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణానికి భూముల సేకరణ ప్రధాన అడ్డంకిగా మారింది. మొత్తం ఏడు రహదారులను విమానాశ్రయం ప్రారంభించే నాటికి పూర్తిచేయాలని అధికారులు నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఆయా ప్రాంతాల్లో రహదారుల విస్తరణకు అవసరమైన భూమిని ఇవ్వడానికి కొంతమంది ముందుకువచ్చారు. వాటిని వీఎంఆర్‌డీఏ పేరిట రిజిస్టర్ చేసే విషయంలో నిబంధనలు అడ్డంకిగా మారాయి. దాంతో ఇప్పటివరకూ ఒకే ఒక్క రిజిస్ట్రేషన్ జరిగింది. నిబంధనలు మారిస్తే తప్ప భూముల బదిలీ కాని పరిస్థితి ఏర్పడింది. దీనిపై ఏం చేయాలా?...అని అధికారులు మథనపడుతున్నారు. మాస్టర్‌ప్లాన్ రహదారులకు మొత్తం 700 మంది నుంచి భూములు సేకరించాలని అధికారులు నిర్ణయించారు. ప్రతిఫలంగా ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) ఇస్తామని హామీ ఇచ్చారు. దీనికి స్పందించి 300 మంది వరకు ముందుకువచ్చారు. ఆయా భూములను వీఎంఆర్‌డీఏ పేరిట రిజిస్టర్ చేస్తే...ఆ తరువాత టీడీఆర్ ఇచ్చి పనులు మొదలుపెడతారు. ఈ విధంగా డాక్యుమెంట్ రాసుకొని ఆనందపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళితే...అధికారులు అన్నీ పరిశీలించి, దానికి నాలుగు శాతం కన్వేయన్స్ స్టాంపు డ్యూటీ, 0.5 శాతం ట్రాన్స్‌ఫర్ డ్యూటీ చెల్లించాలని సూచించారు. రైతులు ఇచ్చేవి వ్యవసాయ భూములైనా ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నందున చదరపు గజాల్లోనే లెక్కిస్తున్నారు. ఇలా 500 చ.గ. స్థలం వీఎంఆర్‌డీఏ పేరిట రిజిస్టర్ చేయడానికి (గజం విలువ రూ.20 వేలు అనుకుంటే) సుమారు రూ.4.5 లక్షలు చెల్లించాల్సి వస్తోంది. దీంతో రైతులు వెనకడుగు వేస్తున్నారు. తమ భూములు తీసుకోవడమే కాకుండా, మళ్లీ లక్షల రూపాయలు కట్టమంటే ఎక్కడ తెస్తామంటూ వెనక్కి వెళ్లిపోతున్నారు.

గిఫ్ట్ డీడ్ చేయాలని అధికారుల ఒత్తిడి

ఈ భూములు రహదారుల నిర్మాణానికి ఇస్తున్నారు కాబట్టి 'గిఫ్ట్ డీడ్' కింద రిజిస్టర్ చేయాలని వీఎంఆర్‌డీఏ అధికారులు ఒత్తిడి పెడుతున్నారు. ఆ విధంగా చేస్తే కేవలం 0.5 శాతం ట్రాన్స్‌ఫర్ డ్యూటీ (500 గజాలకు రూ.50 వేలు) చెల్లిస్తే సరిపోతుందంటున్నారు. ఏదైనా స్థిర, చరాస్తులను కుటుంబ సభ్యుల మధ్యే గిఫ్ట్ డీడ్ చేస్తారు. ఇతరులకు గిఫ్ట్ డీడ్ చేయాలంటే...ఆ ఆస్తిని ఇచ్చినందుకు ప్రతిఫలం ఏమీ తీసుకోకూడదు. ఆ విషయం డాక్యుమెంట్‌లో స్పష్టంగా రాయాలి. అప్పుడే దానికి 0.5 శాతం ఫీజు కట్టించుకుంటారు. కానీ వీఎంఆర్‌డీఏ రాసిన డాక్యుమెంట్‌లో తాము ఆ భూమిని తీసుకుని బదులుగా 'టీడీఆర్' ఇస్తున్నామని పేర్కొంది. అంటే ప్రతిఫలం ఇస్తున్నారు కాబట్టి...దాని విలువ ప్రకారం 4.5 శాతం ఫీజు కట్టాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు చెబుతున్నారు.

కలెక్టర్ వద్దకు పంచాయితీ

మాస్టర్‌ప్లాన్ రహదారులను త్వరగా పూర్తిచేయాలని ప్రభుత్వం చెబుతుండడం, ఇక్కడ చూస్తే భూ సేకరణ పూర్తికాకపోవడంతో ఈ పంచాయితీ కలెక్టర్ హరేంధిర ప్రసాద్ దృష్టికి వెళ్లింది. దాంతో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను ఆయన పిలిపించుకొని మాట్లాడారు. చట్టంలో నిబంధనల ప్రకారమే తాము నడుచుకోవలసి ఉందని, టీడీఆర్ తీసుకునే భూములను గిఫ్ట్ డీడ్ చేయడం వీలు కాదని వారు తేల్చి చెప్పారు. ఎటువంటి ఫీజు లేకుండా ఆయా భూములు రిజిస్టర్ చేయాలంటే ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. ఈ విషయాన్ని జిల్లా అధికారులు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లారు. ఇంకా అక్కడి నుంచి ఎటువంటి ఉత్తర్వులు రాలేదు. అవి వస్తే తప్ప ఇక్కడ మాస్టర్‌ప్లాన్ రహదారుల నిర్మాణ ప్రక్రియ ముందుకు కదలదు.

# ఆదోనికి ఎగనామం! జిల్లా ఏర్పాటుకు ఒప్పుకోని ప్రభుత్వం

**ప్రజల ఆకాంక్ష పట్టించుకోని రాజకీయ నేతలు**
**ప్రత్యేక జిల్లా చేస్తే పశ్చిమ ప్రాంతం అభివృద్ధికి అవకాశం**
**కొరవడిన రాజకీయ నేతల ప్రయత్నాలు**
**పెద్ద హరివాణం మండలంతో సరిపుచ్చిన మంత్రివర్గ ఉప సంఘం**




**నమస్తే హైదరాబాద్ :** ఆదోని చారిత్రాత్మకంగా, రాజకీయంగా ఘన చరిత్ర కలిగిన పట్టణం. 160 ఏళ్ల క్రితం 1865లోనే నాటి బ్రిటీష్ పాలకులు మున్సి పాలిటీగా ఏర్పాటు చేశారు. రాయలసీమ జిల్లాల్లో తొలి మున్సిపాలిటీ ఇది. స్వాతం త్ర్యం తరువాత ఏర్పడిన రెవెన్యూ డివిజన్ కేంద్రం.

జిల్లా కేంద్రం కర్నూలుకు 102 కిలో మీటర్ల దూరంలో ఉంది. కలెక్టరేట్, జిల్లా కార్యాలయాల్లో పనుల కోసం వెళ్లాలంటే ప్రజలకు వ్యయ ప్రయాసలు తప్పడం లేదు. ఆదోని జిల్లా చేయాలని 2022లోనే ప్రజలు డిమాండ్ చేశారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం లోనైనా జిల్లా అవుతుందని ఆకాంక్షించారు.

ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రా లయం, పత్తికొండ నియోజకవర్గాల కేంద్రా లు, వివిధ గ్రామాల నుంచి కర్నూలు జిల్లా కేంద్రానికి 72 నుంచి 150 కిలో మీటర్లు దూరం అవుతుంది. అదే ఆదోని జిల్లా చేస్తే సగటున 25-40 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. ప్రజలకు ఇది ఎంతో ప్రయో జనకరం.

నంద్యాల జిల్లాలో కలిపిన నంది కొట్కూరు, డోన్ నియోజకవర్గాల ప్రజలు తమను కర్నూలు జిల్లాలో కలపాలని డి మాండ్ చేస్తున్నారు. ప్రజల సౌలభ్యం కోసం ఆ రెండు నియోజకవర్గాలను కర్నూలు జిల్లాలో విలీనం చేసి, ఆదోని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేస్తే నిత్యం కరువుతో తల్లడిల్లే పశ్చిమ పల్లెసీమల్లో అభివృద్ధి వేగం పెరిగే అవకాశాలు మెండుగా ఉండేవి.

కర్నూలు, నవంబరు 25 జిల్లాల పునర్విభజన ప్రధాన లక్ష్యం పరిపాలన సౌలభ్యం. ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు. పశ్చిమ ప్రాంతం పల్లెసీమ ప్రజలు వివిధ పనుల కోసం దాదాపు 100-150 కిలో మీటర్లు దూరంలోని ఉన్న కర్నూలుకు వెళ్లాల్సిందే. ఆదోని కేంద్రంగా జిల్లా చేస్తే కర్నూలు పూర్వవైభవం కోల్పోతుందనే సాకుతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పాత రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆదోని, ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, పత్తికొండ నియోజకవర్గాలను కలుపుతూ ఆదోని కేంద్రంగా జిల్లా చేయాలని ప్రజలు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. ఆదోని జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తున్నారు. అయితే రాజకీయ నాయకుల నుంచి ఆశించిన మద్దతు కరువైంది. ఫలితంగా మంత్రివర్గ ఉప సంఘం కనీసం పరిగణలోకి కూడా తీసుకోలేదు. ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాత్రం అప్పుడప్పుడు తన గళం వినిపించారు. మిగిలిన ప్రజా ప్రతినిధులు మంత్రివర్గ ఉప సంఘం వద్ద తమ గళం ఏమాత్రం వినిపించకపోవడంపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. ఆదోని జిల్లా ఆకాంక్ష సాకారం కావాలంటే ప్రజా ఆందోళనకు తోడుగా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి తీసుకు వచ్చినప్పుడే సాధ్యమవుతుంది. గత వైసీపీ హయాంలో చేసి అడ్డగోలు విభజనను సరిదిద్ది ఆదోని జిల్లాను చేసేందుకు మంత్రివర్గం ఉప సంఘం ప్రతిపాదించక పోవడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.

ఆదోని జిల్లా డిమాండ్ ఈనాటిది కాదు

కర్నూలు జిల్లాలో అత్యంత వెనుకబడిన పశ్చిమ ప్రాంతం ఆదోని డివిజన్. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని కేంద్రంగా జిల్లా చేయాలని డిమాండ్ ఈనాటి కాదు. 72-75 ఏళ్లుగా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. స్వాతంత్ర్యానికి ముందు, ఆ తరువాత కూడా ఆదోని డివిజన్ కర్ణాటకలోని బళ్లారి జిల్లాలో ఉండేది. 1952లో భాషా సంయుక్త రాష్ట్రాలు ఏర్పడిన తరువాత బళ్లారి నుంచి ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు ప్రాంతాలను కర్నూలు జిల్లాలో విలీనం చేశారు. ఆ సమయంలో ఆదోని కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేసి కర్ణాటకలోనే ఉంచాలని ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామానికి చెందిన ఈశ్వరయ్యస్వామి, జె. నరసింహమూర్తి ఆచారి, కౌతాళం మండల పరిధిలోని బదినేహాల్‌కు చెందిన రంగన్నగౌడ్, ఎమ్మిగనూరుకు చెందిన వై.గాదిలింగన్నగౌడ్ డిమాండ్ చేసినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. అయితే అప్పట్లో వారి డిమాండ్ సాకారం కాలేదు. 1968-68లో ప్రకాశం జిల్లా ఏర్పటు చేసిన సమయంలో కూడా అనంతపురం జిల్లా గుంతకల్లు, ఆదోని డివిజన్ కలిపి ఆదోని లేదా గుంతకల్లు కేంద్రంగా జిల్లా చేయాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. దివంగత టీజీ వసంత గుప్త జిల్లా సమితి అధ్యక్షుడిగా పని చేసిన సమయంలో కూడా ఈ డిమాండ్ తెరపైకి తెచ్చారు. ఈ తరువాత 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక జిల్లాల విభజనకు కసరత్తు మొదలు పెట్టినప్పటి నుంచి నంద్యాలతో పాటుగా ఆదోని జిల్లా చేయాలని ప్రజలు ఆందోళనలకు దిగారు. ఇలా 72 ఏళ్లుగా ఆదోని జిల్లా కోసం ప్రజలు డిమాండ్ చేస్తూనే ఉన్నారు తప్పా పాలకులు ఆలకించడం లేదు.

తాజా కూటమి ప్రభుత్వం వచ్చాక జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనకు మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేయడంతో ఆదోని జిల్లా ఏర్పాటుపై ప్రజల్లో ఆశలు చిగురించాయి. అయితే ప్రజల ఆకాంక్ష, ఆశలు అడియాశలుగా మారాయి.

జిల్లా డిమాండ్ ఎందుకంటే..

ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం నియోజకవర్గాలు జిల్లా కేంద్రం కర్నూలుకు దూరంగా ఉండడమే కాకుండా అభివృద్ధి దూరంగా ఉన్నాయి. నిత్యం కరువు, వలసలతో గ్రామీణ ప్రజలు తల్లడిల్లుతున్నారు. ముఖ్యంగా మెజార్టీ పల్లెసీమలు తాగునీటి కోసం తల్లడిల్లాల్సిన దైన్యపరిస్థితి ఉంది. అదే ఈ ప్రాంతమే ఓ జిల్లాగా ఏర్పడితే అభివృద్ధికి వేగంగా అడుగులు పడుతాయి.

జిల్లా కేంద్రానికి 100-150 కిలో మీటర్ల దూరంలో ఉండడంతో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎస్పీ సహా జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ నామమాత్రంగా ఉంటుంది. అత్యవసరం, ప్రభుత్వ ఆదేశాలు ఉంటే తప్పా ఆయా శాఖల అధికారులు పర్యవేక్షణకు రావడం లేదని అంటున్నారు. కొన్ని శాఖల అధికారులు నెలలో ఒకటి రెండు రోజులు కూడా వచ్చిన దాఖలాలు లేవని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అదే ఆదోని జిల్లా అయితే.. జిల్లా కేంద్రం నుంచి ఏ గ్రామానికి వెళ్లాలన్నా గంటకు మించి సమయం పట్టదు. దీంతో పర్యవేక్షణ పెరిగి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, పాలన అందుతుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా ప్రాతిపదికన అభివృద్ధి అజెండా చేపడితే ఆదోని ప్రాంతం కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది. పారిశ్రామిక, వాణిజ్య పరంగా రెండో ముంబాయిగా పేరుగాంచిన ఆదోనికి మళ్లీ పూర్వవైభవం వచ్చే అవకాశం లేకపోలేదు. ఎమ్మిగనూరు జెర్సీ పశుక్షేత్రం పరిధిలో దాదాపు 1,500 ఎకరాలకు పైగా పశు సంవర్ధక శాఖకు చెందిన ప్రభుత్వ భూములు నిరుపయోగంగా ఉన్నాయి. ఈ ప్రాంతం జిల్లా అయితే పారిశ్రామికంగా, జాతీయ విద్యా సంస్థలు ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుంది. ఒకే వేళ జిల్లా స్థాయి పరిపాలన కార్యాలయాలు ఏర్పాటుకు కూడా అనుకూలంగా ఉంటుంది.

రాజకీయ అభివృద్ధి కూడా సాధ్యమే. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఆదోని జిల్లా నుంచి ఒకరు మంత్రివర్గంలో ఉంటారు. ఐదు నియోజకవర్గాలే కావడంతో అభివృద్ధికి నిధుల సమస్య కొంతవరకు తీరుతుంది. అంతేకాదు భవిషత్తులో విశ్వవిద్యాలయం సహా కేంద్ర, రాష్ట్ర విద్యా సంస్థలు కూడా ఏర్పాటు చేసేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

అడిగింది జిల్లా.. ఇచ్చింది మండలం!

ఆదోని జిల్లా సహా ఆదోని నియోజకవర్గానికి ఆదోని, ఆదోని అర్బన్, పెద్దతుంబళం, పెద్దహరివాణం నాలుగు మండలాలుగా విభజించాలని ఇక్కడి ప్రజలు ప్రధానంగా డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మంత్రివర్గ ఉప సంఘానికి వినతి ప్రతం ఇచ్చారు. నాలుగు మండలాల ఏర్పాటు ఆవశ్యకతపై పక్కా వివరాలు, అంకెలతో పాటు నివేదికలు ఇచ్చారు. పెద్దహరివాణం మండలం ఒక్కటే ఏర్పాటుకు మంత్రివర్గం నివేదిక ఇచ్చింది. ఇప్పటికైనా ఐదు నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతితంగా సీఎం చంద్రబాబును ఒప్పించి ఆదోని జిల్లా సహా ఆదోని నియోజకవర్గం కనీసం మూడు మండలాలుగా విభజించేలా ప్రయత్నాలు చేయాలని పలువురు కోరుతున్నారు.

# సినిమా



## మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండానే

ధర్మేంద్ర సింగ్ డియోల్.. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో పరిచయం అక్కర్లేని పేరు. యాక్షన్ కింగ్, హీ మ్యాన్‌గా ఈయన సుప్రసిద్ధుడు. పంజాబ్‌లోని లుధియానా జిల్లా, నస్రాలీ గ్రామంలో డిసెంబర్ 8, 1935న జన్మించారు ధర్మేంద్ర. పంజాబీ సంప్రదాయ కుటుంబంలో పెరగడం వల్ల క్రమశిక్షణతో కూడిన వాతావరణం ఉండేది. బాల్యం నుంచే సినిమా అంటే ఇష్టం ఉండేది.. నాటి స్టార్ యాక్టర్ దిలీప్ కుమార్ నటన ధర్మేంద్రను ప్రభావితం చేసింది. సినిమాల్లోకి రాకముందు ధర్మేంద్ర పంజాబ్‌లో చిన్న చిన్న ఉద్యోగాలు చేశారు. ఉద్యోగం చేస్తూనే.. సినిమా నటుడు కావాలనే తన కలను నెరవేర్చుకోవడం కోసం అవకాశాలను వెతుక్కునేవారు.

1950స్‌లో బాలీవుడ్ చిత్రాలన్నీ ఎక్కువగా ముంబై నుంచే విడుదలయ్యేవి.. కాబట్టి ముంబైకి వెళ్లడం ధర్మేంద్ర ప్రధాన లక్ష్యంగా మారింది. నటుడు కావాలనే దృఢ సంకల్పంతో.. ధర్మేంద్ర తన ఉద్యోగాన్ని, కుటుంబాన్ని వదిలిపెట్టి ముంబైకి వెళ్లారు. ముంబైలో ఆయన ప్రయాణం అంత సులభంగా సాగలేదు. చేతిలో తక్కువ డబ్బు, ఎవరూ తెలియని కొత్త ప్రపంచం. సినిమా స్టూడియోల చుట్టూ తిరుగుతూ.. చిన్న పాత్రల కోసం దర్శక నిర్మాతలను కలిసే ప్రయత్నం చేశారు. కొన్నిసార్లు తిండికి, నివాసానికి కూడా ఇబ్బంది పడేవాళ్లు ధర్మేంద్ర. కెరీర్ మొదట్లో ఎంత ప్రయత్నించినా అవకాశాలు మాత్రం రాలేదు. అదే సమయంలో ఆయనకు నటుడు మనోజ్ కుమార్ వంటి కొంతమంది స్నేహితులు పరిచయమయ్యారు. ఇది ఆయనకు కొంత మానసిక ధైర్యాన్ని ఇచ్చింది. 1958లో ఫిల్మ్‌ఫేర్ మ్యాగజైన్ కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించడానికి నిర్వహించిన 'న్యూ టాలెంట్ కాంటెస్ట్'లో ఆయన పాల్గొన్నారు. నటనలో శిక్షణ లేకపోయినా, తన సహజమైన ఆకర్షణ, ఫిజిక్‌తో ఈ పోటీలో విజయం సాధించారు. ఈ విజయంతోనే ఆయన్ను సినీ పరిశ్రమకు పరిచయం చేస్తూ నిర్మాతలు ఆయనకు తొలి సినిమా అవకాశాన్ని అందించారు. ఈ విజయం ఆయనలోని నటుడికి ఒక ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఆతర్వాత ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించారు ధర్మేంద్ర.ధర్మేంద్ర వ్యక్తిగత జీవితం కూడా ఎప్పుడూ చర్చనీయాంశమే. ఆయనకు ప్రకాశ్ కౌర్‌తో వివాహం జరిగింది. ఈ జంటకు నలుగురు సంతానం.. వాళ్లు సన్నీ డియోల్, బాబీ డియోల్, విజేత, అజిత. ఆ తర్వాత సహనటి, డ్రీమ్ గర్ల్ హేమమాలినితో ప్రేమలో పడ్డారు. అప్పటికే వివాహం కావడంతో, హేమమాలినిని పెళ్లి చేసుకోవడానికి ధర్మేంద్ర ఇస్లాం మతాన్ని స్వీకరించి.. తన మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండా 1980లో హేమమాలినిని వివాహం చేసుకున్నారు. అయితే ఇస్లాం మతాన్నిస్వీకరించారన్న వార్తలను ధర్మేంద్ర ఖండించారు. కాగా హేమమాలిని, ధర్మేంద్రకి ఇద్దరు కుమార్తెలు ఇషా డియోల్, అహానా డియోల్. ఈ రెండు కుటుంబాలను ఆయన గౌరవంగా చూసుకున్నారు. ధర్మేంద్ర వారసత్వాన్ని ఆయన పిల్లలు సన్నీ, బాబీ డియోల్ విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ధర్మేంద్ర కేవలం నటుడిగానే కాకుండా, నిర్మాతగా కూడా మెప్పించారు. ధర్మేంద్ర కేవలం నటుడిగానే కాకుండా.. రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేశారు. 2004లో, ఆయన భారతీయ జనతా పార్టీ తరపున రాజస్థాన్‌లోని బికనీర్ లోక్‌సభ నియోజకవర్గం నుండి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. అయితే, రాజకీయాలపై ఆయనకు అంతగా ఆసక్తి లేకపోవడం వలన, ఆయన పదవీ కాలంలో అంత చురుకుగా లేరు. తన పదవీ కాలం తర్వాత ఆయన రాజకీయాల నుండి వైదొలిగారు. నటనారంగంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా, 2012లో భారత ప్రభుత్వం ఆయనకు భారతదేశంలో మూడవ అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మ భూషణ్ అవార్డును ప్రదానం చేసింది. తన వయస్సు పెరిగినా.. ఆయన ఇప్పటికీ అప్పుడప్పుడు సినిమాలలో నటిస్తూనే ఉన్నారు, ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నారు. ఆయన చివరి సినిమా ఇక్కీస్ డిసెంబర్ 25, 2025న విడుదల కానుంది.





## ఇదో మిరాకిల్..!

పసుపులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇంఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. అలాగే చియా సీడ్స్‌లో ప్రోటీన్, ఫైబర్, ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ సమృద్ధిగా ఉంటాయి. పసుపు నీళ్లలో చియా సీడ్స్ వేసుకుని తాగడం వల్ల శరీరం క్లీన్ అవుతుంది. తద్వారా కాలేయంపై ఒత్తిడి తగ్గుతుంది. లివర్ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ఈ రెండూ ఆరోగ్యానికి మంచివే. పసుపు నీళ్లలో చియా సీడ్స్ వేసుకుని తాగడం వల్ల చర్మం నుంచి విషపదార్థాలు తొలగిపోతాయి. తద్వారా యవ్వనంగా కనిపించొచ్చు. చియా సీడ్స్ జీర్ణక్రియను మెరుగుపరచడానికి హెల్ప్ చేస్తాయి. పసుపులోని గుణాలు పేగులను శుభ్రం చేస్తాయి. ఈ రెండూ కలిపి తాగితే కడుపు ఉబ్బరం, గ్యాస్, యాసిడ్ రిఫ్లెక్స్, మలబద్ధకం వంటి సమస్యలు తొలగిపోతాయి..

పసుపు నీళ్లలో చియా సీడ్స్ వేసుకుని తాగడం వల్ల కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు ఈ నీళ్లు తాగడం మంచిది. పసుపు నీళ్లలో చియా సీడ్స్ వేసుకుని తాగితే ఎనర్జీ లెవెల్స్ పెరుగుతాయి. తద్వారా అలసట తగ్గుతుంది. రోజంతా ఉల్లాసంగా ఉండొచ్చు. చియా సీడ్స్ గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో ఉండే ఫ్యాటీ ఆమ్లాలు గుండె సమస్యలు రాకుండా చూసుకుంటాయి. చియా సీడ్స్‌లో ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ తగ్గించే గుణాలు ఉంటాయి.

పసుపు నీళ్లల్లో ఈ గింజలు వేసుకుని తాగితే కొలెస్ట్రాల్ నియంత్రణ సాధ్యమవుతుంది. పసుపు, చియా సీడ్స్‌లోని గుణాలు కిడ్నీలను డీటాక్స్ చేయడంలో సహాయపడతాయి. తద్వారా కిడ్నీ సంబంధ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.




## చలికాలంలో తప్పనిసరి..!

బీట్‌రూట్‌లో బీటగిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది లివర్‌లో ఉన్న టాక్సిన్లను ఈజీగా తొలగించి, లివర్‌ను ఆరోగ్యంగా మారుస్తుంది. బీట్రూట్ జ్యూస్ తాగడం వల్ల బైల్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో జీర్ణక్రియ మెరుగుపడుతుంది, లివర్‌పై ఒత్తిడి కూడా తగ్గుతుంది. ఇందులో ఉండే బీటైన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది కాలేయంలో కొవ్వు పేరుకుపోకుండా చూస్తుంది. బీట్‌రూట్ రసం తాగడం వల్ల ఫ్యాటీ లివర్ సమస్య రాదు. అంతేకాదు.. బీట్‌రూట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి ఎక్కువగా ఉంటాయి. బీట్‌రూట్ రసం తాగడం వల్ల కాలేయ కణాలు ఆరోగ్యంగా మారుతాయి. కాలేయ నష్టం తగ్గుతుంది.బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల రక్తంలో పేరుకుపోయిన మలినాలు క్లీన్ అవుతుంది. బీట్‌రూట్ రసం తాగితే లివర్ క్లీన్ అవుతుంది. మలినాలు తొలగించబడతాయి. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి బైల్ ఫ్లోను, రక్తప్రవాహాన్ని మెరుగుపరుస్తాయి. బీట్‌రూట్‌లో బీటాలైన్స్ ఉంటాయి. ఇవి కాలేయ వాపును కంట్రోల్ చేస్తాయి. బీట్‌రూట్ రసం తాగడం వల్ల కాలేయం పనితీరు మెరుగుపడుతుంది.

క్రమం తప్పకుండా బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల కాలేయంలో పేరుకుపోయిన కొవ్వు కరుగుతుంది. దీంతో ఫ్యాటీ లివర్ సమస్య తగ్గుతుంది. బీట్రూట్‌లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. బీట్రూట్ రసం తాగితే హిమోగ్లోబిన్ లెవెల్స్ పెరుగుతాయి. రక్తహీనత తగ్గుతుంది.

బీట్‌రూట్ జ్యూస్ చర్మం నుండి గుండె ఆరోగ్యం వరకు ప్రతిదానికి ప్రయోజనకరంగా పనిచేస్తుంది. శీతాకాలంలో బీట్‌రూట్ సమృద్ధిగా లభిస్తుందిజ ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మీరు రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగితే మీ ఆరోగ్యానికి అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. బీట్‌రూట్ జ్యూస్‌లో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇది చర్మానికి పోషణ అందించడంలో, మెరిసేలా చేయడంలో సహాయపడుతుంది.

## భారత్-పాక్ మ్యాచ్ ఎప్పుడంటే?

ఇంటర్నెట్ డెస్క్: టీ20 ప్రపంచ కప్ 2026 షెడ్యూల్ విడుదలైంది. మంగళవారం ఐసీసీ దీనికి సంబంధించిన జాబితాను అధికారికంగా ప్రకటించింది. భారత్, శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నీ జరగనున్న విషయం తెలిసిందే. ఈసారి ఈ మెగా టోర్నీలో 20 జట్లు భాగం కానున్నాయి. అయితే తొలి మ్యాచ్ ఫిబ్రవరి 7న పాక్-నెదర్లాండ్స్ మధ్య కొలంబో వేదికగా జరగనుంది.ఈ టోర్నీలో భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, వెస్టిండీస్, యూఎస్ఏ, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఇటలీ, నేపాల్, పాకిస్థాన్ తలపడనున్నాయి. ఇటలీ మొదటి సారి టోర్నీకి అర్హత సాధించింది. 20 జట్లను నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. ప్రతి గ్రూప్ నుంచి రెండేసి జట్లు సూపర్-8కు అర్హత సాధిస్తాయి. సూపర్-8లోని నాలుగు జట్లను రెండు గ్రూప్‌లుగా విభజిస్తారు. ఇందులో టాప్-2 జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఈ మ్యాచ్‌లు భారత్‌లోని అయిదు వేదికల్లో (అహ్మదాబాద్, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబయి), శ్రీలంకలోని మూడు వేదికల్లో (పల్లెకెలె స్టేడియం, కొలంబోలోని రెండు స్టేడియాల్లో) జరగనున్నాయి.ఫిబ్రవరి 15న.. దాయాది పాకిస్తాన్‌తో పోరు అంటే ప్రతి క్రికెట్ అభిమానికి ఆసక్తే. ఈ టోర్నీలో ఇండియా-పాక్ జట్లు ఫిబ్రవరి 15న కొలంబోలో తలపడనున్నాయి. ఈ చిరకాల ప్రత్యర్థులు ఒకే గ్రూప్‌లో ఉండటం విశేషం. ఆసియా కప్‌లో ఇరు జట్ల మధ్య పోటీ జరగగా.. టీమిండియా గెలిచిన విషయం తెలిసిందే.




## నాలుగో రోజు ముగిసిన ఆట

ఇంటర్నెట్ డెస్క్: దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా ఆట ఓటమి లాంఛనమే అన్నట్టు సాగుతోంది. 26/0 ఓవర్ నైట్ స్కోరుతో నాలుగో రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ప్రొటీస్ జట్టు ఐదు వికెట్లు కోల్పోయి 260 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 288 కలిపి టీమిండియాకు 549 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.

తడబడుతున్నారు..

లక్ష్య ఛేదనకు దిగిన భారత్.. తడబడుతోంది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి రెండు వికెట్లు నష్టపోయి 27 పరుగులు చేసింది. సాయి సుదర్శన్(2), నైట్ వాచ్‌మెన్‌గా వచ్చిన కుల్దీప్ యాదవ్(4) క్రీజులో ఉన్నారు. ఆదిలోనే ఓపెనర్లు యశస్వి జైస్వాల్(13), కేఎల్ రాహుల్(6) పెవిలియన్ బాట పట్టారు. ఇంకా ఒక్క రోజు ఆట మిగిలి ఉంది. భారత్ 522 పరుగుల వెనుకంజలో ఉంది.

వైట్‌వాష్ తప్పదా?

ఆ ఆధిక్యాన్ని.. మన బ్యాటర్ల తీరును చూస్తే ఈ సిరీస్ కూడా వైట్‌వాష్ అయ్యే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఒకవేళ 1-1తో సమం చేయాలంటే టీమిండియా ఈ మ్యాచ్‌లో కచ్చితంగా గెలవాలి. కానీ అది ఏదో అద్భుతం జరిగితే గానీ కష్టం. చివరి రోజు భారత బ్యాటర్లు గట్టిగా పోరాడి మూడు సెషన్లపాటు బ్యాటింగ్ చేయగలిగితే మ్యాచ్‌ను కనీసం డ్రాగానైనా ముగించొచ్చు. మరి సఫారీ బౌలర్లను మనోళ్లు ఏమాత్రం ఎదుర్కొంటారో చూడాలి.




## ప్రాక్టీస్ మొదలుపెట్టిన శ్రేయస్!

ఇంటర్నెట్ డెస్క్: టీమిండియాకు గుడ్ న్యూస్.. గాయం బారిన పడిన స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. జిమ్‌లో నెమ్మదిగా కసరత్తులు చేయడం ప్రారంభించాడు. ఎక్సర్‌సైజ్ బైక్‌సౌ వ్యాయామం చేస్తున్న ఫొటోను అయ్యర్ తన ఇన్‌స్టా స్టోరీలో పోస్ట్ చేశాడు. దీంతో త్వరలోనే శ్రేయస్(%వ్యాప్తతీవఝం ×ఎవతీ%) మైదానంలోకి అడుగుపెడతాడని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.గత నెలలో ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో క్యాచ్ అందుకునే క్రమంలో శ్రేయస్ కడుపు నేలను బలంగా తాకింది. దీంతో అతడి ప్లీహానికి తీవ్ర గాయమైంది. సిడ్నీలోని ఓ ఆసుపత్రిలో రెండు రోజులపాటు ఐసీయూలో చికిత్స చేయించుకున్నాడు. పెద్ద ప్రాణాపాయం తప్పిందని వైద్యులు కూడా చెప్పారు. అక్కడి నుంచి డిశ్చార్జి అయి శ్రేయస్ స్వదేశానికి వచ్చాడు. అప్పటి నుంచి డాక్టర్ దిన్షా పార్థివాలా.. అయ్యర్ ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఇటీవల అతను అల్ట్రాసోనోగ్రఫీ పరీక్ష చేయించుకోగా.. మెరుగుదల కనిపిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. అయితే కడుపుపై ఒత్తిడిని కలిగించే కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. అయ్యర్ పూర్తిగా కోలుకోవడానికి రెండు నెలలకు పైగా సమయం పట్టనుంది. జనవరి 11 నుంచి న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు కూడా శ్రేయస్ అందుబాటులోకి ఉండడు. ఫిట్‌నెస్ సాధించినా మ్యాచ్ ప్రాక్టీస్ ఉండదు కాబట్టి ఫిబ్రవరి-మార్చి నెలల్లో జరిగే టీ20 ప్రపంచకప్ ఎంపికకు శ్రేయస్ పేరును సెలక్టర్లు పరిగణనలోకి తీసుకోవడం కష్టమే.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..